
2లో

## బాధితుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలి




కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

గురువారం 25, సెప్టెంబర్ 2025 | 16 పేజీలు




# భూ సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దాలి..

జీపీవోలు ప్రభుత్వ సంకల్పాన్ని నెరవేర్చాలి

క్షేత్రస్థాయిలో మెరుగైన సేవలను అందించాలి

తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మెన్ లచ్చిరెడ్డి

2లో

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త: గ్రామ స్థాయిలో ప్రజలకు, రైతులకు మేలు జరగాలనే ప్రభుత్వ సంకల్పాన్ని జీపీవో (గ్రామ పాలన అధికారులు) లు నెరవేర్చాలని తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ వి. లచ్చిరెడ్డి అన్నారు. ఇటీవల రెవెన్యూ శాఖలో నియమకమైన జీపీవోలు అంకిత భావంతో పని చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని  సూచించారు. జీపీవోలపై ప్రభుత్వం పెట్టిన గురుతర బాధ్యతను అనునిత్యం గుర్తుంచుకోవాలన్నారు. బుధవారం ఉమ్మడి కరీంనగర్ నగర్ జిల్లా తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల ఐకాస ఆధ్వర్యంలో గ్రామపాలన అధికారుల ఆత్మీయ సమ్మేళనము కరీంనగర్ కలెక్టరేట్ రోడ్డులోని రెవెన్యూ గార్డెన్స్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న లచ్చిరెడ్డి నూతనంగా నియామకమైన జీపీవోలకు భూభారతి చట్టంపై అవగాహన, విధులుబ్రాధ్యతలతో పాటుపారదర్శకత, అంకితభావంతో కూడిన పౌరసేవలపై  దిశా నిర్దేశం చేశారు.

## న్యాయవాద దంపతుల హత్య కేసులో సిబిఐ అధికారుల విచారణ


2లో

మంథని ప్రభాతవార్త; సంచలనం సృష్టించిన న్యాయవాద దంపతులు గట్టు వామన్ రావు నాగమణిల హత్య కేసు పై బుధవారం రెండవసారి సిబిఐ అధికారులు వామన్ రావు తల్లిదండ్రులను విచారించారు. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన న్యాయవాద దంపతుల హత్య కేసు సిబిఐ చేతికి వెళ్లిన తర్వాత తొలిసారిగా గత వారం రోజుల క్రితం మంథనికి వచ్చిన సిబిఐ అధికారులు తిరిగి రెండవసారి బుధవారం మండలంలోని గుంజపడుగు గ్రామానికి వెళ్లి వామనరావు తల్లిదండ్రులను అతని సోదరుని విచారించారు.


2లో

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ళు ఇచ్చే బాధ్యత మాది

### సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ఎండపల్లి ప్రభాతవార్త : అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే బాధ్యత మాది అని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు, మండలం లోని ముంజంపల్లి మారేడుపల్లి గ్రామాల్లో అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన మంజూరు పత్రాలను రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అందజేసారు.

## స్థానిక సంస్థల ఎన్నికలపై కసరత్తు షురూ

వార్డుల వారీగా బీసీ, ఎస్సీ, ఎస్టీల గుర్తింపు ప్రక్రియ చేపట్టనున్న అధికారులు.. బీసీ రిజర్వేషన్లపై ప్రత్యేక జీఓతో ఎన్నికలకు సిద్ధమవుతున్న ప్రభుత్వం



2లో

## స్థానిక సంస్థల ఎన్నికలపై కసరత్తు షురూ

### వార్డుల వారీగా బీసీ, ఎస్సీ, ఎస్టీల గుర్తింపు ప్రక్రియ చేపట్టనున్న అధికారులు.. బీసీ రిజర్వేషన్లపై ప్రత్యేక జీఓతో ఎన్నికలకు సిద్ధమవుతున్న ప్రభుత్వం

**ప్రభాతవార్త కొనరావుపేట:** స్థానిక సంస్థల ఎన్నిక లకు మండల యంత్రాంగం కసరత్తు ప్రారంభించింది. ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం సిద్ధమవుతుండ డంతో నోటిఫికేషన్ ఎప్పుడు వెలువడినా ఎన్నికలు నిర్వహించేందుకు యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోం ది. వార్డులు, గ్రామాలు, మండలాల వారీగా బీసీ, ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన రిజర్వేషన్ల జాబితాలను సిద్ధం చేయాలని ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు రావడంతో అధికారులు కార్యాచరణ మొదలుపెట్టారు. 2011 జనాభా ప్రకారం ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్, 2024 కులగణన ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జాబితాలను సిద్ధం చేసే పనిలో పడ్డారు.నెలాఖరులో నోటిఫికేషన్ వచ్చేనా?గవర్నరు, రాష్ట్రపతికి పంపించిన రిజర్వేషన్ బిల్లు లు పెండింగ్లోనే ఉండిపోవడంతో రాష్ట్ర ప్రభు త్వం ప్రత్యేక జీఓ ద్వారా బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లను కల్పించి ఎన్నికలకు వెళ్లా లన్న ఆలోచనకు వచ్చింది. మరోవైపు కోర్టు ఆదే శాల మేరకు గ్రామ పంచాయతీ ఎన్నికలను ఈనె లాఖరులోగా నిర్వహించాల్సి ఉంది. ఈ నేపథ్యం లో ప్రత్యేక జీఓ జారీ చేసి, ఎన్నికలకు వెళ్లేలా చర్య లు చేపట్టడం, అదే విషయాన్ని కోర్టుకు తెలియజే యాలన్న ఆలోచనలో ఉంది. ఈమేరకు జెడ్పీటీసీ,ఎంపీటీసీ ఎన్నికలతో పాటు గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సిద్ధం కావాలని ప్రభుత్వం కలెక్టర్లను ఆదేశించింది. రిజర్వేషన్ల జాబితాల ఖరారుతోపాటు పోలింగ్ కేంద్రాలు, బ్యాలెట్ బాక్సులను సిద్ధం చేస్తున్నారు గ్రామాల వారిగా ఎంత శాతం..ఉన్నతాధికారుల నుంచి వచ్చిన ఆదేశాల మేరకు మండల పరిషత్, గ్రామ పంచాయతీ అధికారులు స్థానిక ఎన్నికలపై కసరత్తు మొదలుపెట్టారు మండల అభివృద్ధి అధికారులు నిమగ్నమ య్యారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను, 2024జీఓ వచ్చాకే అధికారికంగా రిజర్వేషన్ల ప్రకటనప్రభుత్వం రిజర్వేషన్లకు సంబంధించి ఇంకా జీఓ విడుదల చేయలేదు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని అందుకు సంబంధిం చి జిల్లా యంత్రాంగం ఎస్సీ, ఎస్టీ, బీసీలు.బీసీ రిజర్వేషన్ల




పెంపుతో మారనున్న స్థానాలు..ఈసారి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లుకల్పించనుండటంతో ఇప్ప టివరకు ఉన్న రిజర్వేషన్లు అన్నీ మారిపోను న్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రెం డుసార్లు నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నిక ల్లో అప్పటివరకు ఉన్న రిజర్వేషన్లనే అమలు చేశారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాం గ్రెస్ ప్రభుత్వం దాన్ని తొలగించి రిజర్వేషన్ల రొటేషన్ పద్ధతిని అమలు చేస్తున్నట్లు ప్రకటిం చింది. దీంతో గతంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ రిజర్వే షన్లతో పాటు ప్రస్తుతం పెరగనున్న బీసీ రిజర్వేషన్లతో రిజర్వేషన్ల స్థానాలన్నీ మారిపో నున్నాయి. మరోవైపు బీసీలకు అధిక సం ఖ్యలో సీట్లు లభించనున్నాయి. బీసీ, ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన తర్వాతే మిగిలిన స్థానాలు జనరల్ కు కేటాయించి, అందులో మొత్తంగా మహిళా రిజర్వేషన్లను 50 శాతం అమలు చేసేందుకు చర్యలు చేపట్టనున్నారు.కులగణన ఆధారంగా బీసీలకు రిజర్వేషన్లు కల్పిం చాలని నిర్ణయించారు. ముందుగా మండలాల వారీగా ఎవరు ఎంత శాతం ఉన్నారనే దానిపై జాబితాలను అధికారులు సిద్ధం చేస్తున్నారు. ఆ తరువాత గ్రామాలు, వార్డుల వారీగా కూడా జాబితాలు సిద్ధం చేస్తామని పేర్కొంటున్నారు. 2006, 2013, 2019లో రిజర్వేషన్లను పరిశీలిస్తూనే కొత్త రిజర్వేషన్ల జాబితాలను సిద్ధం చేసే పనిలో పడ్డారు.ఏయే గ్రామం లో ఎంత మంది ఉన్నారనేది తేల్చాలని చెప్పింది. ఇప్పటికే ఓటర్ల జాబితాను సిద్ధం చేసి పెట్టుకున్న అధికారులు రిజర్వేషన్లకు సంబంధించి జనాభాను తేల్చే పనిలో నిమగ్నమయ్యారు. అయితే ప్రభుత్వం జీఓ విడుదల చేసిన తర్వాత అధికారికంగా రిజర్వేషన్ల ఖరారును ప్రకటించనున్నారు. ఏదేమైనా ఎన్నికల కోసం ఎదురుచూస్తున్న గ్రామస్తులు



## న్యాయవాద దంపతుల హత్య కేసులో రెండవసారి సిబిఐ అధికారుల విచారణ

**మంథని ప్రభాతవార్త;** సంచలనం సృష్టించిన న్యాయవాద దంపతులు గట్టు వామన్ రావు నాగమణిల హత్య కేసు పై బుధవారం రెండవసారి సిబిఐ అధికారులు వామన్ రావు తల్లిదండ్రులను విచారించారు. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన న్యాయవాద దంపతుల హత్య కేసు సిబిఐ చేతికి వెళ్లిన తర్వాత తొలిసారిగా గత వారం రోజుల క్రితం మంథని కి వచ్చిన సిబిఐ అధికారులు తిరిగి రెండవసారి బుధవారం మండలంలోని గుంజపడుగు గ్రామానికి వెళ్లి వామనరావు తల్లిదండ్రులను అతని సోదరుని విచారించారు. బుధవారం సాయంత్రం రామగుండం పోలీస్ కమిషనరేట్ నుండి వచ్చిన సిబిఐ అధికారులు గుంజ పడుగు గ్రామానికి వెళ్లి న్యాయవాది వామన్ రావు తండ్రి కిషన్ రావు ను అదేవి దంగా తల్లి తో పాటు సోదరుడు ఇంద్రశేఖర్ ను న్యాయవాద దంపతుల హత్య కేసు కు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. వారం రోజుల వ్యవధిలోనే రెండవసారి సిబిఐ అధికారులు మంథని మండలంలో విచారణ చేపట్టడంతో ఈ కేసు వేగవంతంగా ముందుకు సాగుతుందని పలువురు భావిస్తున్నారు. దాదాపు రెండు గంటలపాటు సిబిఐ అధికారులు వామన్ రావు తల్లిదండ్రులను విచారించడం విశేషం.

## బాధితుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలి

### కేసులలో నిస్పాక్షపాతంగా విచారణ చేయాలి

### పోలీస్ స్టేషన్‌ను పరిశుభ్రంగా ఉంచాలి : ఎస్పీ అశోక్ కుమార్


**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** బాధితుల పట్ల మర్యాదగా ప్రవర్తించి కేసులలో మిస్పాక్షపాతంగా విచారణ చేయాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు దుర్గా నవరాత్రి ఉత్సవాలు, బతుకమ్మ, దసరా పండుగను ప్రశాంతంగా జరిగే విధంగా భద్రత పరమైన ఏర్పాట్లు చేయాలి. జగిత్యాల పట్టణ, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లను ఆకస్మికగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ బుధవారం ఆకస్మికంగా జగిత్యాల పట్టణ, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లో నిర్వహిస్తున్న రికార్డులు, కేసు డైరీలను, రిజిష్టర్ లను పరిశీలించి, రికార్డులన్నీ సక్రమంగా నిర్వహిస్తున్నారా లేదా అని చెక్ చేసి పోలీస్ స్టేషన్లో సిబ్బంది యొక్క పనితీరును తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ లో ఉన్న పెండింగ్ కేసులు అన్ని పూర్తి చెయ్యాలి అని సూచించారు. బాధితులతో మర్యాదగా ప్రవర్తించాలి అని నిష్పక్షపాతంగా విచారణ చేసి న్యాయం జరిగే విధంగా చూడాలి అన్నారు.పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5 ఎస్ విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రంగా ఉండేటట్లు అదేవిధంగా ఫైల్స్, క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు. పాత నేరస్థుల పై నిఘా ఉంచాలన్నారు. ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచుకుంటూ ప్రజలకు, యువతకు ప్రత్యేకంగా సైబర్ నేరాల నివారణ, వారు ప్రస్తుతం వినియోగిస్తున్న నూతన పద్ధతులపై వివరించి వారిలో చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 247 గస్తీ నిర్వహించాలని సూచించా రు. దుర్గా నవరాత్రి ఉత్సవాలు, దసరా వేడుకలు శాంతియుతంగా, ప్రణాళిక ప్రకారం జరగాలని, ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని అధికారులకు సూచించారు.ఎక్కడా శాంతిభద్రతల సమస్య రానివ్వవద్దని అన్నారు. మహిళలు బతుకమ్మ ఆడేటువంటి ప్రాంతాల్లో, దుర్గామాత అమ్మవారు ఏర్పాటు చేసిన ప్రాంతాలలో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షి స్తూ, పెట్రోలింగ్, విజబుల్ పోలీసింగ్ నిర్వహించాలని అన్నారు. ఎస్పీ వెంట సీ.ఐ కరుణాకర్ ఎస్.ఐ లు కుమారస్వామి ,మల్లేష్ ,రవి కిరణ్ ,సుప్రియ, మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ళు ఇచ్చే బాధ్యత మాది

### సంక్షేమ శాఖ మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్

**ఎండపల్లి ప్రభాతవార్త :** అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చే బాధ్యత మాది అని సంక్షేమ శాఖ మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు, మండలం లోని ముంజంపల్లి మారేడుపల్లి గ్రామాల్లో అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన మంజూరు పత్రాలను రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అందజేసారు.ఈ సందర్భం గా 14 మంది మారేడుపల్లి గ్రామానికి చెందిన లబ్ధిదారులకు అలాగే ముంజంపెల్లి గ్రామానికి చెందిన 15 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన మంజూరు పత్రాలను అందేశారు., అనంతరం వారు మాట్లాడుతూ. రాష్ట్రంలో ఉన్న ప్రతి పేదవాడి సొంతింటి కలను నెరవేర్చా లన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్ళడం జరుగుతుందని, అర్హులైన ప్రతి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని, మొదటి విడతలో ఇల్లు రాని వారు ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని ఎంత మంది అర్హులైన పేద లబ్ధిదారులు ఉంటే అంత మందికి ఇళ్లను మంజూరు చేస్తామని, ప్రభుత్వం నుండి అందించే 5 లక్షల రూపా యలను దశల వారిగా లబ్ధిదారులకు అందియడం జరుగుతుందని తెలిపా రు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్ పర్సన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి, ఏ ఈ గౌతమి, అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేంద ర్రెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షులు బాలసాని మల్లేశం, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## భూ సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దాలి

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ రాష్ట్ర గ్రామీణ రైతాంగానికి, ప్రజలకు మెరుగైన సేవలను క్షేత్రస్థాయిలోనే అందించాలనే సంకల్పంతో పాటు గ్రామీణ రెవెన్యూ వ్యవస్థ బలోపేతం, పునర్నిర్మాణంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంపూర్ణ సహకారం, భూ భారతి చట్టం అమలుతో జీపీవో వ్యవస్థ ఏర్పాటు సాధ్యమైందన్నారు. జీపీవోల సమస్యలను తనకి వదిలేసి,ప్రజల సమస్యల పరిష్కారం బాధ్యతను జీపీవో లు స్వీకరించాలన్నారు. తెలంగాణలోని ప్రతి గ్రామాన్ని రెవెన్యూ, భూ సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దాలని ఆయన సూచించారు. రెవెన్యూ చట్టాలకు సంబంధించి తెలంగాణ రెవెన్యూ పత్రికను నడపడం జరుగుతుందన్నారు. గతంలో ఐదు వేల మంది ఉంటే, నేడు 10వేల పైచిలుకు పైగా రెవెన్యూ ఉద్యోగులను రెవెన్యూ శాఖలోకి తీసుకోవడం జరిగిందన్నారు. ఏ ఒక్కరు తప్పు చేసినా, మొత్తం వ్యవస్థకు చెడ్డ పేరు వస్తుందన్నారు. ప్రజలతో సఖ్యతగా ఉండాలని సూచించారు.జీపీవోల సమస్య తీరిందని, ఇతరుల సమస్యలను విస్మరించవద్దన్నారు.కారుణ్య నియామకాలకు సంబంధించి త్వరలోనే తీపి కబురు వస్తుందన్నారు. ప్రజలకు మంచి సేవ చేస్తారని నేను భావిస్తున్నానని, కింది స్థాయి, నుండి ఉన్నత స్థాయి వరకు పదోన్నతులు వచ్చేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జీపీవో ల విధులు,పదోన్నతులు కూడా చాలా పకడ్బందీగా రూపొంచడం జరుగుతుందన్నారు. జీపీవోల వేతనాలకు సంబంధించి ప్రభుత్వ పెద్దలు,సీసీఎల్ఏ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు.త్వరలోనే వేతనాలు అందుతాయని తెలిపారు. ఉద్యోగుల జేఏసీ చైర్మెన్ లచ్చిరెడ్డి సారథ్యంలో గ్రామ పాలన అధికారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని టీజీఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షుడు బాణాల రాంరెడ్డి అన్నారు. రెవెన్యూ వ్యవస్థను చిన్నాభిన్నం చేసిన వ్యక్తులే నేడు మళ్ళీ మన మధ్య తిరుగుతున్నారని అన్నారు. పదోన్నతుల విషయంలో కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. జీపీవో లు ఎలాంటి ప్రలోభాలకు లోను కావద్దని సూచించారు. టీజీటీఏ జనరల్ సెక్రటరీ రమేష్ పాక మాట్లాడుతూ దేశ భవిష్యత్తుకు యువత ఎంత కీలకమో, రెవెన్యూ వ్యవస్థకు జీపీవోలు అంతే కీలకమన్నారు. పోరాడి సాధించుకున్న ఉద్యోగంను ఒక యగ్నంగా భావించి ప్రజలకు నాణ్యమైన సేవలను సత్వరం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మెన్ లచ్చిరెడ్డితో పాటు టీజీటీఏ జనరల్ సెక్రటరీ రమేష్ పాక, టీజీఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు బాణాల రాంరెడ్డి, వి.బిక్షం,రాష్ట్ర అసోసియేషన్ ప్రెసిడెంట్ చిల్లా శ్రీనివాస్, తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ కరీంనగర్ నగర జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కిషన్, రమేష్,టీజీటీఏ కరీంనగర్ నగర కార్యదర్శి రాజేశ్వరి,నవాజ్ షరీఫ్,రిటైర్డ్ తహసీల్దార్గంప శంకరయ్య, మల్లారం అర్జున్,ఆంజనేయ ప్రసాద్,సాయి కిషోర్,బాపుదేవ్,తదితరులు పాల్గొన్నారు.

# జీఎస్టీ ధరల తగ్గింపు వల్ల ప్రజలందరికీ మేలు

### ప్రధానమంత్రి నరేంద్రమోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన బీజేపీ శ్రేణులు

### బీజేపీ నెక్స్ట్ జెన్ జీఎస్టీ ప్రచార అభియాన్ జిల్లా కన్వీనర్ అమరగాని ప్రదీప్ కుమార్ గౌడ్



**జూలపల్లి,ప్రభాత వార్త:**

సుమారు 370 వస్తువులపై జిఎస్టి తగ్గింపు దేశవ్యాప్తంగా జిఎస్టి ధరల తగ్గింపుతో దేశ ప్రజలందరికీ మేలు కలిగిందని నిత్యవసర సరుకులు ధరలు తగ్గుముఖం పట్టడం ద్వారా అందరికీ లాభం జరగనుందని భారత దేశ ఆర్థిక ప్రగతి పరుగులు పెడుతుందని బీజేపీ జిఎస్టి ప్రచార అభియాన్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ అమరగాని ప్రదీప్ కుమార్ అన్నారు.ఈ మేరకు జూలపల్లి మండల కేంద్రంలో జీఎస్టీ ధరల తగ్గింపు ఈనెల 22 నుండి ప్రారంభం అమలు చేసిన సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు,బీజేపీ జీఎస్టీ ప్రచార అభియాన్ జిల్లా కన్వీనర్ అమరగాని ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టాక నరేంద్ర మోడీ దేశ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ఈ దేశాన్ని ప్రపంచంలో అగ్రభాగాన నిలబెట్టాలనే లక్ష్యంతో పనిచేస్తున్నారని వారికి మనమంతా అండగా తోడ్పాటునివ్వాల్సిన అవసరం ఉందని అన్నారు.దేశంలోని అన్ని వర్గాల మేలుకోరే నిర్ణయాలు తీసుకుంటున్న మోడీకి మరొకసారి జూలపల్లి మండల ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు యాంసాని కొమురయ్య,అలుబోజు శ్రీనివాస్,బూసారపు రవీందర్ గౌడ్, దొడ్ల రాజిరెడ్డి,కంచి శ్రీనివాస్, మానుమండ్ల నర్సింగం,మాధవ రెడ్డి,కళ్లెం ప్రతాప రెడ్డి,వేంసాని ఐలయ్య,మల్లెత్తుల బాలయ్య రైతులు.గ్రామ ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# దొంగతనం కేసులో నిందితుడికి ఆరు నెలల జైలు శిక్ష

### కొడిమ్యాల పోలీసుల కృషితో నిందితుడి శిక్ష ఖరారు

**కొడిమ్యాల, ప్రభాతవార్త:**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన దొంగతనం కేసులో నిందితుడికి జైలు శిక్ష ఖరారైంది. ఇస్లాంపూర్ గ్రామానికి చెందిన లక్ష్మీ మార్చి 28, 2025న పని నిమిత్తం కరీంనగర్ వెళ్ళేందుకు ఇంటికి తాళం వేసి బయలుదేరగా ఆ సమయంలో గుర్తు తెలియని వ్యక్తి ఇంటి తాళం పగలగొట్టి లోపల ఉన్న బంగారం, నగదు దొంగిలించాడు. ఈ ఘటనపై బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయగా, ఎస్సై సందీప్ సిబ్బందితో కలిసి దర్యాప్తు చేపట్టి నిందితుడిని రేగుల అజయ్ కుమార్ 50 సంవత్సరాలుగా గుర్తించారు. అరెస్ట్ చేసిన తర్వాత కోర్టుకు హాజరుపరచగా, విచారణలో అతడు నేరాన్ని ఒప్పుకోగ ఈ కేసును విచారించిన జగిత్యాల అదనపు జూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఇన్‌ఛార్జ్ జడ్జి లావణ్య నిందితుడికి ఆరు నెలల జైలు శిక్ష విధించారు.

# విద్యార్థులు కొండా లక్ష్మణ్ బాపూజీ చూపిన మార్గాన్ని అనుసరించాలి

### వ్యాసరచన పోటీలలో వివైఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు అమరగాని ప్రదీప్ కుమార్

**జూలపల్లి,ప్రభాతవార్త:**

జూలపల్లి లో కొండా లక్ష్మణ్ బాపూజీ జీవిత చరిత్ర పై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించిన యువజన సంఘాల నాయకులుదేశం కోసం సమాజం హితం కోసం సర్వస్వాన్ని ధారబోసిన మహనీయులు చూపిన బాటలో విద్యార్థులు నడవాలని,వారి జీవితాలను స్పూర్తిగా తీసుకొని దేశసేవ చేయాలని విద్యార్థి యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షులు అమరగాని ప్రదీప్ కుమార్ విద్యార్థులకు పిలుపునిచ్చారు.ఈనెల 27న కొండా లక్ష్మణ్ జయంతిని పురస్కరించుకొని జయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు దాంట్లో భాగంగా నేడు జూలపల్లి మండల కేంద్రంలో విద్యార్థులకు వ్యాసరచన,ఉపన్యాస పోటీలు నిర్వహించగా ప్రదీప్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని అధిగమించేందుకు క్రమశిక్షణతో కృషి చేయాలని కోరారు.చదువొక్కటే ముఖ్యం కాదని చదువుతో పాటుగా సామాజిక అంశాల పట్ల కూడా స్పృహ కలిగి ఉండాలని అది నిత్య జీవితానికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.అన్ని రంగాల్లో రాణించేలా ప్రణాళికాయుతమైన కఠోరశ్రమతో అది సాధ్యపడుతుందని హితవు పలికారు.యువజన సంఘాల నాయకులు నాగుల అన్వేష్,కోడూరి రాజశేఖర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించగా కొమ్మ సతీష్, మేరుగు కనకయ్య, ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.







# మంథనిలో ఆకట్టుకున్న లక్ష గాజుల బతుకమ్మ

**మంథని ప్రభాతవార్త:**





బతుకమ్మ సంబరాల్లో భాగంగా బుధవారం రాత్రి అందరి పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపంలో ఆర్యవైశ్య సంఘ మహిళల ఆధ్వర్యంలో నిర్వహించిన లక్ష గాజుల బతుకమ్మ సంబరాలు పట్టణ ప్రజలను ఆకట్టుకున్నాయి. లక్ష గాజులతో ప్రత్యేకంగా తయారు చేసిన బతుకమ్మను ఏర్పాటు చేసి మహిళలు బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ మహిళలు కోలాటాలతో పాటు నృత్యాలు చేస్తూ బతుకమ్మ ఆటలు పాటలు, పాడారు. కాగా లక్ష గాజులతో తయారుచేసిన బతుకమ్మను తిలకించడానికి మంథని పట్టణంలోని పలువురు మహిళలు ఆసక్తి కనబరిచారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మహిళ గౌరవ అధ్యక్షురాలు రేపాల ఉమాదేవి, అధ్యక్షురాలు రాచర్ల తిరుమల, ప్రధాన కార్యదర్శి రావికంటి స్వరూప, కోశాధికారి ఎల్లంకి రాధిక, కుక్కడపు కళ్యాణి, కుక్క డపు సుమతి , సంధ్య, పాత శివాని తో పాటు పలువురు మహిళలు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు సంఘ భవనానికి నిధులు మంజూరు


**ప్రభాతవార్త కోనరావుపేట:**



కోనరావుపేట మండలం మల్కాపేట గ్రామ మున్నూరు కాపు సంఘ భవన నిర్మాణానికి ఎంపీ నిధులు ఐదు లక్షలు మంజూరు పత్రాన్ని అందజేసినట్లు బిజెపి మండల అధ్యక్షుడు బాలాజీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘ భవనానికి ఐదు లక్షల నిధులు మంజూరు చేసిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కి కృతజ్ఞతలు తెలిపారు. సందర్భంగా బిజెపి నాయకులు గొట్టే రామచంద్రం పల్లం అన్నపూర్ణ మైపాల్ తిరుపతి జలంధర్ నాగరాజు భూమయ్య ఆనందం దేవయ్య ప్రతాప్ బుగ్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# చంద్రఘంట రూపంలో కనక దుర్గ అమ్మవారు

**జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:**



కనక దుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో అష్టలక్ష్మి ు దేవాలయ అవరణలో నిర్వహిస్తున్న దుర్గా శరన్న వరాత్రోత్సవాలు వైభవంగా కొనసాగు తున్నాయి. ఇందులో భాగంగా మూ డవ రోజు బుధవారం కనక దుర్గ అమ్మవారు వివిధ రకాల పూలతో అమ్మవారికి పుష్పార్చన చేసి పూల అలంకరణ లో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. గోవిందుల రాధాకృష్ణ, అజయ్ శర్మ స్వాములతో మాతలచే సామూహిక కమలార్చన ఘనంగా నిర్వహించారు, సప్త హారతులతో మండపం ప్రాంగణం భక్త కీర్తనలతో మారుమోగింది.

# మర్రిగడ్డ గ్రామంలో పుస్తెలతాడు, సెల్ ఫోన్ దొంగతనం

**చందుర్తి సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:**

చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో బైరగోని అనిత ఇంట్లో బంగారు పుస్తెలతాడు, సెల్ ఫోన్ దొంగతనం జరిగింది,ఎస్సై జిల్లెల రమేష్ వివరాల ప్రకారం.. మంగళవారం రాత్రి అనిత భర్త, పిల్లలు నిద్రలో ఉండగా దొంగతనం జరిగిందని తెలిపారు,ఉదయం లేచే సరికి ఇంటి తలుపులు తెరిచి ఉండగా, బంగారు పుస్తెలతాడు, సెల్ ఫోన్ కనిపించకపోవడంతో ఇంట్లో వెతికినా దొరకలేదని బాధితురాలు తెలిపింది. గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడినట్లు అనుమానంతో అనిత ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై జె.రమేష్ తెలిపారు.

## ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించాలి

ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా కన్వీనర్ పర్షిక సతీష్



**వెంకటాపురం,ప్రభాతవార్త** ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా కన్వీనర్ సతీష్ అన్నారు. వెంకటాపురం మండలం తాసిల్దార్ మేడ వేణుగోపాల్ కు భోదాపురం గ్రామస్తుల భూ సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా సాగు చేసుకుంటున్న ప్రభుత్వ భూమిని అడ్డుకోవడం సరైనది కాదన్నారు. ఆదివాసి రైతులను ఇబ్బందులకు గురి చేస్తే సహించేది లేదన్నారు. ఆదివాసి రైతులు సాగు చేసుకుంటే అటవీశాఖ అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆగ్రహించారు. ఆదివాసుల సంస్కృతి సాంప్రదాయాలపై అస్థిత్వం ఉందని అధికారులు అర్థం చేసుకోవాలన్నారు. ఆదివాసులు సాగులో ఉన్న భూమిని అధికారులు లాక్కోవాలని చూస్తే ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బోదాపురం గ్రామ ప్రజలు కంటి చంద్రరావు, చింత సమ్మయ్య ,పొడెం సత్తిబాబు, కంతి ప్రశాంత్, కట్టం సూరయ్య, కారం సురేష్ ,తెల్లం ఆనంద్ కుమార్, రేగనాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పాము కాటుతో గిరిజన మహిళ మృతి

– కలిపాక గ్రామంలో విషాదం



**వెంకటాపురం అర్బన్ ప్రభాత వార్త** వెంకటాపురం మండలం తిప్పాపురం పంచాయతీ పరిధి లోని కలిపాక గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. ఇంట్లో నిద్రిస్తున్న మిడెం లక్షి ్మ (55) అనే గిరిజన మహిళను బుధవారం వేకువ జామున కట్ల పాము కాటు వేసింది. ఏదో కరిచిందని కుటుంబ సభ్యులకు తెలియజేయడంతో ఆమెను వెంటనే వెంకటాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే మరణించినట్లు మెడికల్ ఆఫీసర్ నిర్ధారించారు. ఈ ఘటనతో కలిపాకతోపాటు చుట్టుపక్కల గిరిజన గ్రామాల్లో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి.

## గర్భసంచి సమస్య లపై మహిళలకు అవగాహన, ఉచిత పరీక్షలు.

మంగపేట సెప్టెంబర్24, ప్రభాతవార్త.



మహిళలకు ఆరోగ్యం పై అవగాహన కలిగి ఉండాలని, ఏదైనా సమస్య వస్తే నిరక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని డాక్టర్ రీది మా తెలిపారు .ప్రముఖ వైద్యురాలు గైనకాలజిస్ట్ చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో స్పెషలిస్ట్ రీదిమా అక్కడకు వచ్చిన మహిళలకు.మెడికల్ క్యాంపులో పరీక్షలు చేశారు. ఆడవాళ్లలో గర్భసంచికి సంబంధించిన సమస్యల గురించి వివరించారు .గర్భిణీ స్త్రీలను పరీక్షించి, వారికి కావలసిన రక్త పరీక్షలను, ఉచితంగా మందులను అందించారు, స్త్రీలలో వచ్చే సమస్యల గురించి, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి, న్యూట్రిషన్ పరంగా అవగాహన ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో డాక్టర్ యమున, డాక్టర్ రీదిమ గైనకాలజిస్ట్, పద్మ హెచ్ వీ, ఏఎన్ఎంలు ,ఆశలు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు. సుమారు 300 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి నట్లు వైద్యురాలు తెలిపారు.

## సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీలో బతుకమ్మ వేడుకలు

ములుగు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త :

సమ్మక్క సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీలో ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించడం జరిగింది. యూనివర్సిటీ విద్యార్థులు తెలంగాణ సంస్కృతిని ప్రతిబించే విధంగా బతుకమ్మలను అలంకరించి అనంతరం బతుకమ్మ పాటలతో ఉత్సాహంగా వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, బోధినేతర సిబ్బంది ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రఫీ స్టూడియో ప్రారంభం

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన నరి ఫోటోగ్రఫీ స్టూడియోను, మణిదీప్ మాట్రిస్ షాప్ ను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ప్రారం భించారు. ఆయన వెంట నాయకులు దారిశెట్టి రాజేష్, ఫహీమ్, బీఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణులు రాజకీయంగా ఎదగాలి

మేడిపల్లి, ప్రభాతవార్త :



విశ్వబ్రాహ్మణులు రాజకీయంగా ఎదగాలని విశ్వనాథుల పుష్పగిరి అన్నారు. విశ్వబ్రాహ్మణ చైతన్య యాత్రలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ విశ్వకర్మలు సాంస్కృతిక, సామాజిక సాధికారతకు, రాజకీయ చైతన్యం, ఆర్థిక స్వావలంబనకు ఆదిలాబాద్ నుండి అసెంబ్లీ వరకు విశ్వనాథుల పుష్పగిరి 1500 కిలోమీటర్ల పాదయాత్రలో భాగంగా మేడిపల్లిలో విశ్వ బ్రాహ్మణులు అందరూ కలిసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పోలాస జనార్ధన్, జిల్లా ఉపాధ్యక్షులు గుండోజి కరుణాకర్, అఖిల భారతీయ విశ్వ పరిషత్ మండల అధ్యక్షులు మేడిపల్లి ప్రవీణ్ కుమార్, క్యాషియర్ మేడిపల్లి నరేష్, సభ్యులు లక్ష్మీనారాయణ, నారాయణ చారి, చిలువేరి గంగాచారి చెక్కపల్లి జనార్ధన్, చౌడారపు నారాయణ, ఎదులాపురం లక్ష్మీనారాయణ, సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## గజ, శేష వాహనాలపై ఊరేగిన శ్రీవారు

కోరుట్ల, ప్రభాతవార్త :





దసరా బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని పట్టణంలోనీ శ్రీ వెంకటేశ్వర ఆలయంలో శ్రీవారు గజ వాహనం, స్థానిక ఆదర్శనగర్లోని అష్టలక్షి ్మ దేవాలయంలో స్వామివారు శేష వాహనాలపై ఊరేగారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు అభిషేకార్చనలు చేపట్టారు. స్వామి వారు ఆయా వాహనాలపై పురవీధుల గుండా ఊరేగగా మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర ఆలయ అర్చకులు, బీర్నంది నరసింహాచారి, ఆలయ ఈవో విక్రం, ఆలయ చైర్మన్ ఎతిరాజం నరసయ్య, ధర్మకర్తలు శ్రీనివాస్, దివాకర్, గంగాధర్, రాములు, విజయ్, పద్మ, శ్రీ అష్టలక్షి ్మ ఆలయ నిర్వహకులు బూరుగు రామస్వామి గౌడ్, ఎలిశెట్టి భూమారెడ్డి, ఆలయ ప్రధానార్చకులు ఇందుర్తి మధుసూదనాచారి, శ్రీ పేరంబదూరి శ్రీనివాసచారి, యజ్ఞాచార్యులు సముద్రాల శ్రీరామాచార్యులు, శ్రీనివాసాచార్యులు, భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# కోరుట్ల వార్త

## ఇందిరమ్మ ఇళ్ళు నిర్మాణాల పరిశీలన

మేడిపల్లి, ప్రభాతవార్త :



ఇందిరమ్మ రాజ్యంలో ఇల్లు లేని ప్రతి పేద కుటుంబానికి ఇల్లు ఇవ్వడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చొరవతో పేదలకు ఇందిరమ్మ ఇంటి కల సాకారమైందని ముస్కెం జలందర్ గౌడ్ అన్నారు. మేడిపల్లి మండలంలోని కొండాపూర్ గ్రామంలో లబ్ధిదారుల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ముస్కెం జలంధర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత పదేళ్లుగా ఎదురు చూసిన ఇందిరమ్మ ఇంటి కల నెరవేరిందన్నారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ గ్రామపంచాయతీ సెక్రటరీ ఎండి ఇసక్, మరిపెల్లి స్వామి గౌడ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎదులాపురం వేణు, ముస్కెం నాగరాజు, జంగిలి స్వప్న, చిట్యాల రాజేష్, ముస్కెం క్రాంతి కుమార్ గౌడ్, డప్పు ప్రేమ్ సాగర్, ముస్కెం నారాయణ, కుంట శంకర్, ఎండి అన్వర్, మంగళ ఎర్రయ్య, సుధబోయిన రాజేష్, కుంట నారాయణ, జంగిలి నరేష్, ధోనిపాల కొండయ్య, రాగుట్ల స్వామి, రాగుట్ల హరీష్, కారోబార్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు..

## స్వచ్ఛత హి సేవలో భాగంగా సఫాయి మిత్ర సురక్షా షహర్

కోరుట్ల, ప్రభాతవార్త :



మున్సిపల్ కమిషనర్ రవీందర్ ఆదేశాల మేరకు స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా బుధవారం పారిశుధ్య కార్మికులకు సఫాయి మిత్ర సురక్షా షహర్ లో భాగంగా అయ్యప్ప గుట్టలో గల పీహెచ్సి లో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించి రక్త పరీక్ష, ఇతర పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ హెల్త్ క్యాంపు నిర్వహించిన గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్ స్వాతి లక్ష ్మణ్, డాక్టర్ కె. అచ్యుత్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. పారిశుద్ధ విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్క కార్మికుడు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించి ఈ హెల్త్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పట్టణ పారిశుద్ధంలో పారిశుద్ధ కార్మికులు చేసే సేవలు మరువరానివని, పారిశుధ్య విధులు నిర్వహిస్తూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచి ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండడంలో ప్రముఖ పాత్ర వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వాతి లక్ష ్మణ్, డాక్టర్ కె. అచ్యుత్, సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, అశోక్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్, మజీద్, హాస్పిటల్ సిబ్బంది, పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

## ఆన్లైన్ సెంటర్ ప్రారంభం

భీమారం, ప్రభాతవార్త :

భీమారం మండలంలోని ఒడ్యాడ్ గ్రామంలో బస్టాండ్ వద్ద భీమారం మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి సుధ ఆన్లైన్ సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మారుమూల గ్రామమైన ఒడ్యాడ్ లో ఆన్లైన్ సెంటర్ పెట్టిన ఉడుగుల వివేక్ ను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంటర్ నిర్వాహకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జీఎస్టీ తగ్గింపు ఫలాలు పేదవారికి అందేలా చర్యలు తీసుకోవాలి

**నేరేడుచర్ల సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:**

కేంద్ర ప్రభుత్వం తగ్గించిన జీఎస్ టి స్లాబ్ ఫలితాలు పేదవారికి అందేలా చర్యలు చేపట్టాలని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు కోరారు, బుధవారం నేరేడుచర్ల లోని సిపిఐ కార్యాలయం ప్రజా భవన్ లో పార్టీ సమావేశంలో మాట్లాడుతూముఖ్యంగా కిరాణం సామానలపై ఏమాత్రం రేటు తగ్గలేదని 22వ తేదీకి ముందు ఉన్న విధంగా ఉన్నాయే తప్ప ఏ ఒక్క కిరాణం వస్తువుపై ఒక్క రూపాయి కూడా ధర తగ్గలేదని విమర్శించారు. గత ఎనిమిది సంవత్సరాలుగా పేద మధ్యతరగతి వర్గాల రక్తాన్ని పీల్చిన కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని జీఎస్టీ రేటు తగ్గిస్తే అది మధ్య దళారులకే లాభం చేకూరే విధంగా ఉంది తప్ప సామాన్యులకు ఏమాత్రం ఉపయోగపడటం లేదని ఆరోపించారు. జీఎస్ టి స్లాబు తగ్గినప్పటికీ రేట్లు అలాగే కొనసాగుతున్నాయని తక్షణమే కట్టుదిట్టమైన చర్యలు తీసుకుని జీఎస్టీ ఫలాలు



పేదవారికి అందే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. పెట్రోల్ డీజిల్ జీఎస్టీ పరిధిలోకి తేవాలని అనేక రాష్ట్రాలు కోరుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం పెడచెవిన పెడుతున్నదని విమర్శించారు. ఈ సమావేశంలో మండల సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు చిలకరాజు శ్రీను ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పరికె భరత్ తదితరులు పాల్గొన్నారు

# గెల్లి అప్పారావు, అరుణల సామాజిక సేవలు గొప్పవి

**హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 24, ప్రభాత వార్త :**

సామాజిక సేవకులు మాజీ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షు లు దివంగత గెల్లి అప్పారావు అరుణ దంపతుల సామాజిక ఆధ్యాత్మిక సేవలు గొప్పవని పలువురు నాయకులు అన్నారు. బుధవారం పట్టణం లోని దేవరం అనసూర్య గడ్డి రెడ్డి ఫంక్షన్ హాల్ లో జరిగిన వారి సంతాప సభ లో పలువురు నాయకులు పాల్గొ ని వారి చిత్ర పటాలకి పూలమా లలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ పట్టణంలో ఎన్నో సేవాభివృ ద్ధి కార్యక్రమాలు చేపట్టి భార్యా భర్తలిద్దరూ ఒకేసారి మరణించ డం చాలా బాధాకరమని వారి ఆత్మలకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియే షన్ అధ్యక్షులు సాముల రామ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి అజీజ్ పాష, డిసిసి ప్రధాన కార్యదర్శి గెల్లీ రవి, మాజీ ము న్సిపల్ చైర్మన్ గెల్లి అర్చన న్యా యవాదులు



నెట్టే సత్యనారాయ ణ, కుక్కడపు బాలకృష్ణ, అంబ టి శ్రీనివాస్ రెడ్డి, గోపాలకృష్ణ, ఎడ్ల విజయ్, సతీష్ బెల్లంకొండ వెంకటనారాయణ, వంకాయల నరసింహారావు, మాజీ కౌన్సిల ర్లు, పలు పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# ఫ్యాక్టరీ ఘటనలో అరెస్టు చేసిన కార్మికులను వెంటనే విడుదల చేయాలి

**సి.పి.ఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు**

**గరిడేపల్లి, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త :**

డక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీలో జరిగిన ఘటనలో అరెస్టు చేసిన ఉత్తర ప్రదేశ్ చెందిన కార్మికులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం మండల కేంద్రంలో జరిగిన సిపిఐ పార్టీ మండల కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ. పొట్టకూటి కోసం పూట గడవక అన్నమో రామచంద్ర అంటూ ఉన్న ఊరుని సొంత కుటుంబాలను వదులుకొని పొట్ట చేతబట్టుకొని వలస వచ్చిన కార్మికులపై పెట్టిన కేసులను మానవతా దృక్పథంతో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని అన్నారు. ఉత్తర ప్రదేశ్, బీహార్ రాష్ట్రాల నుండి వేలాది కూలీల వలస తీసుక వచ్చి తక్కువ వేతనంతో మన రాష్ట్రంలోని పరిశ్రమలలో పనిచేస్తున్నారని, దీనిలో భాగంగానే డక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీలో కూడా ఉత్తరప్రదేశ్ కార్మికులు తక్కువ వేతనాలకు పనిచేస్తున్నారన్నారు. డక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీలో జరిగిన ఘటన పోలీసులకు కార్మికులకు మధ్య జరిగిన ఘటన కాదని యాదృచ్ఛికంగా అనుకోకుండా జరిగిందే తప్ప వేరే ఉద్దేశంతో జరిగినది కాదని ప్రభుత్వం మానవతా దృక్పథంతో పెద్ద మనసుతో ఆలోచించి వారిపై పెట్టిన కేసులు వెనక్కి తీసుకోవాలని వారి కుటుంబాలను ఆదుకోవాలని ఆయన కూలర్. డెక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం వారి పరిశ్రమంలో పనిచేస్తూ దురదృష్టవశాత్తు చనిపోయిన కార్మికుడికి న్యాయం చేసి యజమాన్యం ఇచ్చిన మాట నిలబెట్టుకుంటే ఈ ఘటన జరిగేది కాదని ఆయన అన్నారు. యాజమాన్యాలు ఎంతసేపటికి కార్మికుల శ్రమ దోచుకోవడం తప్ప వారికి న్యాయం చేయాలని ఆలోచన ఉండదని, ప్రభుత్వం సహకారంతో తమ హక్కుల కోసం గొంతు ఎత్తిన కార్మికులను అణచి వేస్తున్న విషయం అందరికీ తెలుసన్నారు. డక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం ఆంధ్రా నుండి వచ్చి



తెలంగాణలో సిమెంట్ ఫ్యాక్టరీలు నెలకొల్పి ఇక్కడ ఖనిజ సంపదతో వేలకోట్ల రూపాయలు అర్జిస్తున్నారని, ఇక్కడ ప్రజలు ఆ ఫ్యాక్టరీ వల్ల వెదజల్లే విషవాయువులకి హాస్పటల్ పాలై మరణిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్యాక్టరీలో పని చేసే తెలంగాణ ఉద్యోగులకు కొంతమందికే రెగ్యులర్ జాబులు ఇచ్చి మిగతా వారిని కూలీలుగా వాడుకోవడమే కాక, ఇతర రాష్ట్రాలైన ఉత్తర ప్రదేశ్, బీహార్ కార్మికులు తక్కువ కూలికి పనిచేస్తున్నారని వారిని కార్మికులుగా పెట్టుకొని శ్రమ దోపిడీ చేస్తున్నారని ఆయన ఆరోపించారు. దీనిని పోలీసులు కార్మికులకు మధ్య జరిగిన ఘర్షణగా చూడకుండా కార్మికుడు మరణిస్తే ఇస్తానన్న నష్టపరిహారం ఇవ్వకుండా మాట తప్పిన కారణంగానే వారు ధర్నా చేశారని అన్నారు. మాట తప్పిన యాజమాన్యంపై కూడా చర్యలు తీసుకొని ఇక ముందు ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలని ఆ సమయంలో కార్మికులు కూడా సహనం పాటిస్తే బాగుండేదని ఆయన అన్నారు. ప్రజలు రక్షణ కోసం రాత్రి పగళ్ళు పనిచేస్తూ అందులో భాగంగా రోజు కూడా మన రక్షణ కోసం పనిచేసే పోలీసులపై దాడి చేయడం కూడా కరెక్ట్ కాదని ఆయన అన్నారు. సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, ఏఐటిసి జిల్లా కార్యదర్శి త్రిపురం సుధాకర్ రెడ్డి, కుందూరు వెంకటరెడ్డి, ఆంజనేయులు, నబి, సైదులు, లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యత విభాగంలో మైహోం పరిశ్రమకు బంగారు పతకం

**మేళ్లచెరువు, సెప్టెంబర్24, ప్రభాతవార్త:**

సిమెంట్ నాణ్యత విభాగంలో మేళ్లచెరువు మండల కేంద్రంలోని మైహోం సిమెంట్ పరిశ్రమ రెండు బంగారు పతకం సాధించినట్లు యూనిట్ హెడ్ నందనమూడి శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సిమెంట్ తయారీలో నాణ్యత, పటిష్టత కోసం రెండు తెలుగురాష్ట్రాల లోగల సిమెంటు పరిశ్రమల ఎంప్లాయిస్ కు భారత ప్రభుత్వ అనుబంధ సంస్థ అయిన క్వాలిటీ సర్కిల్ ఫోరం ఆఫ్ ఇండియా హైదరాబాదు బేగంపేటలో బుధవారం పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. వివిధ సంస్థలకు చెందిన 227 టీంలు ఈ పోటీలలో పాల్గొనగా, మై హోం పరిశ్రమ ప్రతినిధులు కనబర్చిన ప్రతిభ వలన రెండు గోల్డ్ మెడల్స్ దక్కించుకున్నట్లు చెప్పారు. క్వాలిటీ విభాగపు ఎంప్లాయిస్ జితేందర్ నాయక్ ను శ్రీనివాస రావు అభినందించారు.



# లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు పొందిన జగిత్యాల గౌతమా హై స్కూల్ కరెస్పాండెంట్

**జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:**



పట్టణంలోని గోవిందుపల్లి ప్రాంతానికి చెందిన గౌతమా హై స్కూల్ కరస్పాండెంట్ కంది కైలాసం అన్నపూర్ణ దంపతులకు ప్రముఖ ఎలక్ట్రానిక్ మీడియా హైదరాబాదులో నిర్వహించిన అవార్డుల కార్యక్రమంలో లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు పొందారు. ఈ కార్యక్రమంలో మేనేజ్మెంట్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు విద్యార్థులు ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు.

# అక్రమంగా తరలిస్తున్న గోమాతలు

**అడ్డుకున్న దుర్గమాత భక్తులు**

**రుద్రంగి ప్రభాత వార్త:**



రుద్రంగి మండల కేంద్రంలోని బుధవారం రాత్రి సమయంలో ఆటోలో అక్రమంగా గోమాతలను తరలిస్తు పట్టుబడ్డారు. గ్రామస్తులు, పోలీసుల వివరాల ప్రకారం ఆవులను మరిగడ్డ నుండి జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం కలిగోట గ్రామానికి ఆటోలో తరలిస్తుండగా రుద్రంగి శివారులో స్థానిక గ్రామ యువకులు, దుర్గామాత భక్తులు ఇట్టి విషయాన్ని తెలుసుకుని ఆటోను అడ్డుకొని పోలీసులకు సమాచారం అందించి వేములవాడ కోరుట్ల ప్రధాన రహదారిపై ధర్నాకు దిగారు. ఆవులను తరలిస్తున్న యజమాని ఇవి సాదుకోవడానికని డొంక తిరుగుడు సమాదానం చెప్పగా పోలీసులకు అనుమానం వచ్చి ఆవులను తరలిస్తున్న తీసుక వ్యక్తిని విచారించగా అవి అమ్మటానికని తెలుసుకున్నారు. ఇందుకు కారణమైన వ్యక్తిపై కేసు నమోదు చేయాలని తరలిస్తున్న ఆటోను సీజ్ చేయాలని గ్రామ యువకులు ఫిర్యాదు చేయగా ఎస్సై శ్రీనివాస్ మాట్లాడుతూ.. వారిపై చర్యలు తీసుకుంటానని ఆవులను వేములవాడ గోశాలకు తరలిస్తామని, ఆవులను తీసుకెళ్తున్న ఆటోను సీజ్ చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. కాగా ఈ విషయంపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతామని ఎస్ఐ తెలిపారు.

# అర్హులైన ప్రైవేట్ టీచర్లకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

**హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త :**

నియోజకవర్గ కేంద్రంలో ఉన్న అర్హులైన ప్రైవేట్ టీచర్లందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గొట్టి నాగరాజు యాదవ్ కోరారు ప్రైవేట్ ఉపా ధ్యాయుల సొంతింటి కలను ప్రభుత్వం సాకారం చేయాలని కోరుతూ తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ నియోజ కవర్గ కమిటీ ఆధ్వర్యంలో హుజూర్ నగర్ ఆర్డిఓ శ్రీనివాసులు కి వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ టీచర్లు చాలీచా లని వేతనాలతో ఇంటి అద్దెలు చెల్లిం చలేక దీన స్థితిలో జీవనం గడు పుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వారికి ఫణిగిరి గట్టు వద్ద సింగిల్ బెడ్ రూమ్ ఇండ్లు లేదా ఇళ్ల స్థలాలు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. ఈ విషయంలో రెవెన్యూ డివిజనల్ అధికారి గా ప్రత్యేక చొరవ తీసు కొని ఇండ్లు ఇప్పించి న్యాయం చేయాలని వారు కోరారు. తమ సమస్య పట్ల ఆర్డిఓ శ్రీనివాసులు సానుకూలం గా స్పందించారని ఆయన తెలి పారు. ఈ కార్యక్రమం లో నియో జక వర్గ అధ్యక్షులు చికాకోళ్ల శ్రీనివాస చారి, నాయకులు పిల్లి ఆనంద్ కుమా ర్, ఎ. విజయ్ కుమార్, గొట్టే నాగమణి, బెల్లం కొండ సునీత, రేపాకుల నాగ ప్రశాంతి కోల్ల పూడి రవి, పింగళి నర్సి రెడ్డి, ఉమా, ఉష, మోనిక, వినోద, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ రైతుల పట్ల నిరక్ష్యంగా వ్యవహరిస్తుంది

## ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :

కాంగ్రెస్ ప్రభుత్వం మూడుసార్లు రైతుబంధు ఎగవేసి ఒక్కసారి ఇచ్చి గొప్పలు చెప్పుకోవడంలో ముందున్నారని కోరుట్ల శాసనసభ్యులు కల్వకుంట్ల డాక్టర్ సంజయ్ అన్నారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతు 5 10 000 ఐదు లక్షల పదివేల రూపాయల విలువ గల 21 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగిందని ఎమ్మెల్యే వివరించారు. రైతులకు రైతుబంధు ఎగవేయడం కాంగ్రెస్ పార్టీ రైతుల పట్ల నిరక్ష్యం చూపుతోందని మండిపడ్డారు. రైతులకు ఎప్పుడు టిఆర్ఎస్ పార్టీ మాత్రమే తోడుగా ఉందని స్పష్టం చేశారు. రైతులకు యూరియా కొడతా రాకుండా చూసిన పార్టీ బి.ఆర్ఎస్ పార్టీని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కొత్త ఆలోచనలు లేకుండా రైతుల కోసం పేదల కోసం ఏదైనా చేయాలనే తపన వారిలో లేదని ఎమ్మెల్యే అన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో పెంచిన బీడీ కార్మికుల పెన్షన్, రైతుబంధు, రైతు బీమా, కళ్యాణ లక్ష్మి ్మ వంటి పథకాలను గుర్తు చేస్తూ ప్రతి కుటుంబానికి బిఆర్ఎస్ ప్రభుత్వం మేలు జరిగేలా పనిచేస్తుందన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో అటువంటి పథకాలు ఎక్కడ కనిపించడం లేదని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ఆదాయం పెంచడంలో బి.ఆర్.ఎస్ చేసిన కృషిని వివరించారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా అయ్యే నాటికి రాష్ట్ర ఆదాయం నెలకు



కేవలం 4000 కోట్లు మాత్రమే ఉండేదని కెసిఆర్ కృషితో, శ్రమతో 18500 కోట్లు పెంచారని గుర్తు చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో అవినీతి లేకుండా అభివృద్ధి దిశగా ప్రభుత్వాన్ని నడపమని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో భూమి ధరలు పడిపోయి రైతులు ఇబ్బందులు పడుతున్నారు అని గుర్తు చేశారు. రాష్ట్రానికి దిశా దారి చూపగల సామర్థం ఉన్న ఏకైక పార్టీ టిఆర్ఎస్ పార్టీ అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎలక్షన్లలో టిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఆయనతోపాటు మాజీ వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, జాజాల జగన్ రావు, డబ్బా మాజీ సర్పంచ్ పుప్పాల నర్సయ్యా, యువ నాయకులు దుద్దుల మహిపాల్, సమ్మెట రఘు, తదితరులు పాల్గొన్నారు

# మెట్‌పల్లి వార్త



## ప్రభుత్వ వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలి

-మున్సిపల్ కమిషనర్ మోహన్

మెట్ పల్లి,ప్రభాతవార్త:



ప్రభుత్వ వైద్య సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ మోహన్ అన్నారు. స్వస్త్ నారీ శక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని అర్బన్ హెల్త్ సెంటర్ ఆవరణలో బుధవారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.అర్బన్ వైద్యాధికారి వాణిరెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహిం చగా.. కార్యక్ర మాన్ని మెట్టుపల్లి మున్సిపల్ కమిషనర్ టి.మోహన్ ప్రారంభిం చారు. ఇందులో భాగంగా కంటికి సంబంధించిన వైద్య నిపుణులు డాక్టర్ సుజాత, గర్భిణీ స్త్రీలకు సంబంధించిన డాక్టర్ శిరీష ,జనరల్ సర్జరీ విభాగానికి సంబంధించిన డాక్టర్ వెంకటేష్‌లు కార్యక్రమానికి వచ్చిన ప్రజలందరికీ పరీక్షలు నిర్వహించి,మందులు పంపిణీ చేశారు.అలాగే అంగన్వాడీ సూపర్వైజర్ ప్రతిభ,అంగన్వాడీ టీచర్లు పోషణ అభియాన్ గురించి ప్రజలకు వివరించారు.పౌష్టిక ఆహారం,ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలని తెలిపారు.అర్బన్ వైద్యాధికారి డాక్టర్ వాణి బిపి, షుగర్ వ్యాధుల పైన అవగాహన కల్పించగా, ప్రజలకు యోగా గురించి యోగా చేయడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి అవగాహన కల్పించారు.ఈకార్యక్రమంలో మండల వైద్యాధికారి ఎలాల అంజిత్ రెడ్డి,సానిటరీ ఇన్స్పెక్టర్ అక్షయ్,టీఎంసీ శివ,ఎన్విరాన్ మెంట్ ఇంజినీర్ విష్ణు,అంగన్వాడీ సూపర్వైజర్ ప్రతిభ,వైద్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘము ఆద్వర్యంలో దుర్గమ్మకు ఘనంగా ఆజ్య అభిషేకం

మెట్‌పల్లి టౌన్ ప్రభాత వార్త:



దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్థానిక వాసవి దేవాలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పురోహితులు భాస్కర శర్మ బాలకృష్ణ శర్మ ఆద్వర్యంలో బుధవారం నవరాత్రి ఉత్సవాలు ఆర్యవైశ్య సంఘము అధ్యక్షులు రాంబాబు ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు మూడో రోజు అమ్మవారి ఉత్సవ విగ్రహానికి ఆ్నజ్య (నెయ్యి) తో అభిషేకం నిర్వహించారు అనంతరం పంచామృతాభిషేకం అష్టోత్తర శతనామావళి కలషా పూజ, రకరకాల పుష్పలతో అమ్మవారికి సమర్పించారు. కార్యక్రమాలు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు మైలారపు లింబాద్రి లక్ష్మీ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో భక్తులు మహిళలు పాల్గొన్నారు.

## కోనేరు పరిశుభ్రంగా ఉంచుదాం

మున్సిపల్ కమిషనర్ మోహన్

మెట్‌పల్లి టౌన్,ప్రభాతవార్త :



పట్టణంలోని అతి పురాతన ఆలయమైన చెన్నకేశవస్వామినాథ ఆలయ ప్రాంగణంలో గల కోనేరును పరిశుభ్రంగా ఉంచుకుందామని మున్సిపల్ కమిషనర్ మోహన్ అన్నారు. బుధవారం స్వచ్ఛోత్సవ్ స్వచ్ఛత హీసేవ సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు కార్యక్రమంలో భాగంగా కమిషనర్ మాట్లాడుతూ, 100 సంవత్సరాల పైబడి అతి పురాతనమైన శ్రీ చెన్నకేశవ స్వామినాథ ఆలయ ప్రాంగణంలో కోనేరును పారిశుద్ధ్య పనులు చేపట్టడం జరిగిందన్నారు. పురాతనమైన కోనేరును మన ఊరిలో ఉండడం మన అదృష్టం మని, అపరిశుభ్రం చేయకుండా కాపాడుకొని పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. కోనేరు లోపల విపరీతంగా నాసు, గడ్డి పిచ్చి మొక్కలు పెరిగిపోవటం వలన క్లీనింగ్ చేసి అపరిశుభ్రమైన నీటిని తొలగించి స్వచ్ఛమైన నీరును నింపి బ్లీచింగ్ పౌడర్ చల్లడం జరిగిందన్నారు. దేవాలయాలకు వచ్చే భక్తులు కోనేరులో పూలు గాని ఇతర వస్తువులు గాని వేసి అపరిశుభ్రం చేయరాదని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ అక్షయ్ కుమార్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, టీఎంసీ సోమిడి శివ, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ లీగల్ సెల్ కమిటీకి సత్కారం

మెట్‌పల్లి,ప్రభాతవార్త:

మండలంలోని వేంపేట గ్రామంలో ఇటీవల నియమితులైన కోరుట్ల



నియోజకవర్గ లీగల్ సెల్ కన్వీనర్ ఎం.డి. రజాక్,కో కన్వీనర్ మన్నే గంగాధర్ లను మెటుపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వేంపేట గ్రామంలో బుధవారం శాలువాలతో సత్కరించారు. ఈ సందర్బంగా నియోజకవర్గ కన్వీనర్ ఎం.డి. రజాక్ మాట్లాడుతూ.. ఇట్టి నియామకానికి సహకరించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు,కొమిరెడ్డి కరం, కొమిరెడ్డి విజయ్ ఆజాద్, టీపీసీసీ లీగల్ సెల్ స్టేట్ కన్వీనర్, సీనియర్ న్యాయవాది కోటగిరి వెంకటస్వామి,నిజామాబాద్ పార్లమెంటరీ కో ఆర్డినేటర్ జగదీశ్వర్, జగిత్యాల జిల్లా లీగల్ సెల్ చైర్మన్ ఎం.డి.సలీమ్ లకు ధన్యవాదాలు తెలిపారు.ఈకార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కోటగిరి చైతన్య,మార్కెట్ డైరెక్టర్ శేఖర్ గౌడ్ ,నాయకులు అల్లూరి సురేందర్,పెంటపర్తి శ్రీను,రమేష్,సుకుమార్ రెడ్డి, ఏలేటి ముత్యంరెడ్డి,మ్యాదరి రమేష్,రమేష్ రెడ్డి,ముస్కు శేఖర్,నరేష్ రాజు,గాజంగి ధర్మరాజు, మారు రాంరెడ్డి,సామ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## చక్కర కర్మాగార సందర్శనకు మంత్రుల రాక

-మంత్రుల పర్యటన విజయవంతం చేయాలి

-రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు

మల్లాపూర్, ప్రభాతవార్త:



మండలంలోని ముత్యంపేట నిజాం చక్కర కర్మాగారం పునః ప్రారంభించె విషయంలో ముందడుగు దిశగా ఈనెల 26న ముత్యంపేట నిజం చెక్కర ఫ్యాక్టరీ కర్మాగారం ఆవరణలో రాష్ట్ర మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, అడ్లూర్ లక్ష్మణ్ కుమార్,రాష్ట్ర వ్యవసాయ చెరుకు అభివృద్ధి పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులతో సమావేశం ఏర్పాటు చేశారని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు బుధవారం విలేకరుల సమావేశంలో తెలిపారు.మల్లాపూర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..చక్కర కర్మాగారం సందర్శనకు వస్తున్న మంత్రుల సమావేశానికి నియోజకవర్గంలోని రైతులు హాజరై,చెరుకు పంట ఫ్యాక్టరీ కెపాసిటీకి సరిపడా పండించే విషయంలో మంత్రులు, ఉన్నతాధికారుల దృష్టికి తమ సమస్యలు తీసుకురావాలని కోరారు.అలాగే రైతులకు ఏ అవసరం ఉన్న ప్రభుత్వం ముందుండి తీర్చుతుందని హామీ ఇవ్వడానికే చక్కెర కర్మాగారం పునరుద్ధరణ కోసమే మంత్రులు ఉన్నతాధికారులు ఈ కార్యక్ర మానికి హాజరవుతున్నారని పేర్కొన్నారు. రైతులందరూ ఈ కార్యక్రమానికి హాజరు కావాలని, ఫ్యాక్టరీ పరిధిలో చెరుకు పంట పండించి ఫ్యాక్టరీ పునః ప్రారంభానికి తోడ్పాటున అందించాలని జువ్వడి కృష్ణారావు రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా కిసాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎలాల జలపతి రెడ్డి,మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఇట్టడి నారాయణరెడ్డి, అంతడుపుల నరసయ్య,గడ్డం లక్పతి రెడ్డి,నల్ల బాబురెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

చెన్నారావుపేట, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

మండలంలోని లింగగిరి గ్రామంలో మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు బుధవారం ఆర్థిక సహాయం అందించారు. ఇటీవలే గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త అనుముల సుధాకర్ తల్లి సరోజన మృతి చెందారు. గ్రామ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చీకటి చిన్న రాజు, గౌరవ అధ్యక్షులు చిందం కుమార్, మాజీ సర్పంచ్ మదారపు భాస్కర్‌ల ఆధ్వర్యంలో రూ.ఆరువేలు అందించి మనోధైర్యాన్ని కల్పించారు.

## ప్రభుత్వ బాలిక బతుకమ్మ సంబరాలు

*సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :*

పట్టణంలోని సెస్ ప్రభుత్వ బాలికల కళాశాలలో బతుకమ్మ పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు . విద్యార్థులు బతుకమ్మలను పేర్చి ఆట పాటలతో హోరెత్తించారు. ముఖ్య అతిథిగా రిటైర్డ్ డిగ్రీ లెక్చరర్ , వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ శుక్లా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బతుకమ్మ పండుగ యొక్క విశిష్టతను, గొప్పతనాన్ని విద్యార్థినిలకు వివరించారు.అందమైన బతుకమ్మలను పేర్చిన విద్యార్థినిలను అభినందించారు. బతుకమ్మ పాటలు పాడిన విద్యార్థినులకు బహుమతులు అందించారు.కళాశాల ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వనజ కుమారి, లెక్చరర్స్ మురళీ, సీతారాము,సునీత,శ్రీనివాస్,ప్రవీణ్ కుమార్,నవీన్ రెడ్డి, ఆఫ్రోజ్



సుల్తాను,సునీత, జబీఉల్లా, గంగరాజు, కృష్ణవేణి,షాహిదా ,ఆఫీస్ సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.




## తుల్జా భవాని సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం

*సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త*



:దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పట్టణంలోని గాంధీనగర్, మార్కెట్ ఏరియాలో ఏర్పాటు చేసిన శ్రీ తుల్జా భవాని సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని శ్రీ తుల్జా భవానీ సేవా సమితి గౌరవ అధ్యక్షులు గుండ్లపెల్లి పూర్ణచందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాల భాగంగా ప్రతిరోజు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో శ్రీ తుల్జా భవానీ సేవా సమితి అధ్యక్షులు వలస చంద్రశేఖర్ , ప్రధాన కార్యదర్శి సాప పురుషోత్తం, వార్డు ప్రముఖులు ఆడెపు రేవంత్ , కొడం అమర్నాథ్ , సభ్యులు అన్నల్ దాస్ సాయిలు, వలస లక్ష్మీనారాయణ , శ్రీరాముల రవిందర్ , చిప్ప శ్రీకాంత్ , వాసాల లక్ష్మీనారాయణ, చిదుర స్నేహిత్ , సాప సతీష్ , వంగరి గోపి , గజ్జెల్లి సత్యనారాయణ, గడ్డ సుధాకర్ భక్తులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ రద్దుకు ఆర్ ఎస్ ఎస్ బీజేపీ చేస్తున్న కుట్రలను ప్రతిఘటించాలి

*సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :*

బతుకమ్మ దసరా పండుగలలో కులవివక్షను సహించంకేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్ బాబుతిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో దళిత వాడల్లో వెయ్యి దేవాలయాల నిర్మయం కంటే వెయ్యి విద్యాలయాలు హాస్టల్ నిర్మించేందుకు కృషి చేయాలని అప్పుడే సమాజం ఎదుర్కొంటున్న రుగ్మతలను రూపుమాపడానికి దోహద పడుతుందని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు అన్నారు. ఆర్ఎస్ఎస్ బిజెపి రాజ్యాంగ రద్దుకు చేస్తున్న కుట్రలను యువతరం ప్రతిఘటించాలని ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు అప్పచెప్పే విధానాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. .పండగలు ఉత్సవాలన్నీ ప్రజలు సమైక్యంగా జరుపుకోవాలని చెప్పారు సామాజిక మాధ్యమాలలో మహనీయుల లక్ష్యాలు ఆశయాలను కుల నిర్మూలన లక్ష్యాలను విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు




. ఆటాసిటీ బాధితులకు రావాల్సిన పరిహారాన్ని రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి తిప్పారపు సురేష్,కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి నాగరాజు ,

సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మూషం రమేష్, డి వై ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు అరుణ్, ఐద్వా జిల్లా కార్యదర్శి విమల, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి, గన్నేరపు నర్సయ్య, సీఐటీయూ జిల్లా నాయకులు రమేష్ చంద్ర, సూరం పద్మ, మిట్టపెల్లి రాజమల్లు ఎం ప్రతాప్ కుమార్ నరేష్ నరేందర్ అనూక్ దుర్గాప్రసాద్ వినయ్ నరేందర్ సురేష్ ,ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు

## జాతీయ సేవా పథకం ఆవిర్భావ దినోత్సవం

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆవిర్భావ దినోత్సవం బుధవారం నిర్వహించారు. ప్రిన్సిపాల్ దేవరాజం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు జాతీయ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని దేశ భవిష్యత్తుకు పునాదులు వేయాలని పిలుపునిచ్చారు.సామాజిక దృక్పథంతో సాంఘిక దురాచారాలను రూపుమాపడములో ముందుండి నాయకత్వ లక్షణాలను పెంపొందించుకునే విధంగా క్రియాశీలక పాత్ర పోషించాలని సూచించారు. అనంతరం కళాశాలలో విద్యార్థినిలతో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ అధికారి కుమారస్వామి,అధ్యాప బృందం,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా శివ కేశవ స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలు

*ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 24,ప్రభాతవార్త*

ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ గ్రామములోశివ కేశవ స్వామి ఆలయంలో శివ కేశవ కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. కళ్యాణ వేడుకలు తిలకించుటకు వివిధ ప్రాంతాలు,పట్టణాలలో స్థిరపడ్డ వారి రాకతో కళకళ లాడిన శివ కేశవ ఆలయాలు.భారీగా విరాళాలు, కట్నకానుకలు ఒడిభియ్యం సమర్పించారు. భక్తులు,మహిళలు మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం యంత్ర ప్రతిష్ఠ,తదనంతరం మూర్తి ప్రతిష్ఠ,మూర్తి స్థిరీకరణ,శాంతి ప్రతిష్ఠ హవనములు, కళ న్యాసం,ప్రాణ ప్రతిష్ఠ,మహాపూజ,జయాది హోమం,నేత్రోన్మీలినం, బలిహరణ,స్వామి వార్ల కళ్యాణ వేడుకలు మండప ఉద్వాసన,అవబృహ స్నానం తదితర కార్యక్రమాలన్నీ వేద పండితులు,ఆలయ పురోహితులు, అర్చకుల నేతృత్వంలోఅంగరంగ వైభవంగా వైభవంగా సాగాయి.ప్రాచీన శివ కేశవ ఆలయాల అభివృద్ధిలో,మూడురోజుల పాటు నిర్వహించిన ఉత్స వాలను విజయ వంతం చేయుటలో ఆలయ కమిటీ,భక్త బృందం చేసిన కృషి మరువలేనిది స్వామి వార్ల కళ్యాణ వేడుకలకు అధిక సంఖ్యలో భక్తులు పుస్తె



మట్టెలు,నగదు,ఒడిభియ్యం,కట్న కానుకలు,ధన రూపేణా,వస్తు రూపేణా, సమర్పించి బొప్పాపూర్ గ్రామ శివ కేశవ స్వాములపై ఉన్న భక్తిని చాటుకున్నారు. మూడు రోజుల పాటు శివ కేశవ స్వామి వార్ల ఆలయాలలో వేడుకలను నిర్విఘ్నంగా పూర్తి చేయుటలో గ్రామానికి చెందిన పురోహితులు బ్రహ్మ శ్రీ రాచర్ల విశ్వనాథ శర్మ , రాచర్ల శ్రీనివాస్ శర్మ,దత్తు శర్మ లతో పాటు పలువురు పురోహితులు,అర్చకులు కొండపాక శ్రీనివాస చార్యులు,శ్రీదర్ చార్యులు ఆయా కుటుంబాల కుటుంబ సభ్యులు విశ్రాంతి లేకుండా శ్రమించి అందరి మన్ననలు అనుకున్నారు. శివ కేశవ స్వామి వార్ల కృపా కటాక్షాలు సర్వ జనుల పై వుండాలని ఆలయ పురోహితులు,అర్చకులు ఆశీర్వచనాలు ఇచ్చారు.ఈ సందర్భంగా వేలాది మంది భక్తులకు మహ ప్రసాదంగా అన్న ప్రసాదాన్ని ఆలయ కమిటీ వితరణ చేశారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ ఎల్లారెడ్డిపేట ఆధ్వర్యంలో నష్టపోయిన కుటుంబాలకు సహాయం

*.ఎల్లారెడ్డిపేట,సెప్టెంబర్ 24,ప్రభాత వార్త*




ఇటీవల కాలంలో వరద తాకిడికి గురై అన్ని విధాలుగా నష్టపోయినటువంటి కుటుంబాలకు లయన్స్ క్లబ్ ఎల్లారెడ్డిపేట ఇంటర్నేషనల్ వారి సహకారంతో ఉమ్మడి జిల్లాలో సుమారు 13 లక్షల విలువైన నిత్యావసర వస్తువులు అందించడం జరిగింది. ఇందులో భాగంగా నేడు ఎల్లారెడ్డిపేట మండలంలోని 25 కుటుంబాలకు, గంభీరావుపేట మండలంలోని నర్మాల గ్రామంలో 18 వరద తాకిడికి గురై నష్టపోయిన కుటుంబాలకు మరియు గంభీరావుపేటలో 8 కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి సుమారు 5000 రూపాయల విలువైన 27 రకాల నిత్యావసర వస్తువులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కోదండ రాములు, వైస్ డిస్టిక్ గవర్నర్ బద్రేశం, జోన్ చైర్ పర్సన్ కోట సతీష్, పి డి జి అనంతుల శివప్రసాద్, జి ఎల్ టి కోఆర్డినేటర్ ఇనగుర్తి రమేష్, ఎల్లారెడ్డిపేట లయన్స్ క్లబ్ బాధ్యులు నందికిషన్, ముత్యాల శ్రీనివాస్ రెడ్డి, వయ్యావుల రామచంద్రం, నాయిని భాస్కర్ రెడ్డి, సద్ది లక్ష్మారెడ్డి, రావుల ముత్యం రెడ్డి, గొర్రె మల్లేష్, పెంజర్ల రవి,పాల్గొన్నారు.

## లింగన్నపేట బ్రిడ్జి పనులు పరిశీలన

*గంభీరావుపేట , ప్రభాతవార్త:*

గంభీరావుపేట మండలం లింగన్నపేట బ్రిడ్జి పనులను మాజీ ఎమ్మెల్యే, పీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి కటకం మృత్యుంజయం బుధవారము కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు. మూడేళ్లుగా నిర్మించ తలపెట్టిన బ్రిడ్జి పనులు పూర్తి కాకపోవడం తాత్కాలికంగా వేసిన రోడ్డు వరద ఉదృతికి కొట్టుకుపోగా తీసుకోవలసిన చర్యలపై పర్యవేక్షి ంచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్దమ్మ నుండి లింగన్నపేట 11 కిలోమీటర్ల రోడ్డు కష్టపడి మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి హయాంలో ఆర్ అండ్ బి ద్వారా రోడ్డు వేయించడం జరిగిందన్నారు. వంతెన నిర్మాణానికి సంబంధించిన పనుల విషయమై రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. బిఆర్ఎస్ పాలనలో 10 కోట్ల అంచనా వ్యయంతో లో లెవెల్ వంతెన నిర్మాణానికి మంజూరు చేశారని, ఐదు సంవత్సరాలు అయినా పనులు 10 శాతం కూడా పూర్తి కాలేదని సదరు కాంట్రాక్టు పనులు ఆంధ్రప్రదేశ్ కు చెందిన వారికి అప్పగించారు అప్పగించారని అన్నారు, అప్పటి మంత్రి మరియు నియోజకవర్గ ఎమ్మెల్యే కేటీఆర్ ప్రభావంతో ఇలా జరిగి ఉండవచ్చునని అనుమానం వ్యక్తం చేశారు. కొత్త వంతెన నిర్మాణాన్ని ప్రారంభించే ముందు, అప్పటి కాంట్రాక్టర్ దశాబ్దాల క్రితం నిర్మించిన బలమైన మరియు క్రియాత్మకమైన లో లెవెల్ బ్రిడ్జి ని చట్టవిరుదంగా కూల్చేశారని, పురాతనమైన వంతెన వరదలు వచ్చే సీజన్లో రెండు రోజులు తప్ప ప్రజలకు బాగా ఉపయోగపడేదని అన్నారు. కాంట్రాక్టర్ కూలగొట్టిన పాత వంతెన నుండి సలాకను విక్రయించావడని, వ్యక్తిగత లాభం కోసం ప్రజా మౌలిక సదుపాయాలను కాంట్రాక్టర్ కూని చేశారని ఆరోపించారు. ఆర్ అండ్ బి శాఖ ఇప్పటివరకు ఎటువంటి చర్యలు కాంట్రాక్టర్ పై తీసుకోలేదన్నారు. ప్రతి ఏటా నదికి అడ్డంగా ఒక తాత్కాలిక మట్టి రోడ్డును నిర్మిస్తున్నారని, దీని మూలంగా అనేక నెలలు రాకపోకలకు అంతరాయం కలుగుతుందన్నారు. ప్రస్తుత కాంట్రాక్టర్ను వెంటనే రద్దుచేసి, కాంట్రాక్టర్ ను బ్లాక్ లిస్టులో విధించి భారీ జరిమానా విధించాలని కోరారు. ప్రాజెక్టు పురోగతిని పరిరక్షి ంచడంలో విఫలమైన అధికారులపై శాఖపరమైన చర్యలు తీసుకుని సకాలంలో వంతెన పనులు జరిగేలా మరియు విధానాల ప్రకారం కొత్త టెండర్ వేసి, బ్రిడ్జి పనులు త్వరితగతిన అయ్యేలా చూడాలన్నారు. చూడాలని కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమద్, నాయకులు అక్కపల్లి బాలయ్య, అజ్మీర భాస్కర్, మేడ భాస్కర్, పిట్ల బాబు, సోషల్ మీడియా వారియర్ గౌరీ శంకర్, బంగ్లా రాజు గౌడ్, గంగి స్వామి, వేషాల వెంకటి, మల్యాల రాజేశ్వర్, ఎల్ల బాలకృష్ణ, శంకర్, మాదుగుల మల్లయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బాల్ రెడ్డి, కోటలింగం, గుర్రం రాజు గౌడ్ గోపగారి లక్ష్మీనారాయణ గౌడ్, ఎర్ర నరసయ్య, లచ్చయ్య, బాపురెడ్డి, గుడి కాడి బాలయ్య తోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# రాజీ మార్గమే రాజా మార్గం

-లోక్ అదాలత్ లో జిల్లా పరిధిలో 3214 కేసులు పరిష్కారం
-కేసుల పరిష్కారం కృషి చేసిన పోలీసులకు అభినందనలు
-జిల్లా జడ్జి రత్న పద్మావతి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:







కేసులలో రాజీమార్గమే రాజా మార్గమని జిల్లా జడ్జి రత్న పద్మావతి పేర్కొన్నారు..జాతీయ మెగా లోక్ అదాలత్ విజయవంతం చేయడం లో కృషి చేసిన పోలీస్ అధికారులను సిబ్బందిని అభినందించి ప్రశంసా పత్రాలు అందజేసిన జిల్లా జడ్జి రత్న పద్మావతి రాజీ మార్గాన కేసులను పరిష్కరించడానికి ఈనెల 13న శనివారం నాడు నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్ లో జిల్లా పరిధిలో 3214 కేసుల పరిష్కారానికి కృషి చేసిన పోలీస్ అధికారులు, సిబ్బంది, బార్ అసోసియేషన్ వారిని జిల్లా జడ్జి రత్న పద్మావతి అబినందించారు బుధవారం జిల్లా కోర్టు ప్రాంగణం లో ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి శ్రీమతి రత్న పద్మావతి మాట్లాడుతూ .. పోలీస్ అధికారులు, బార్ అసోసియేషన్, కోర్టు సిబ్బంది ఎంతో కష్టపడి కేసులలో ఉన్న కక్షిదారులను స్వయంగా కలిసి రాజీ మార్గం రాజ మార్గమని, లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని మరియు ఇరు వర్గాలకు న్యాయం జరుగుతుందని అవగాహన కల్పించినందున ఈ కేసులు పరిష్కరించబడినాయని తెలిపారు. గతంలో ఎప్పుడు లేని విధంగా కేసులను పరిష్కరించడంలో చక్కగా వ్యవహరించిన బార్ అసోసియేషన్, పోలీస్ అధికారులను, సిబ్బందిని అభినందిస్తూ రానున్న రోజుల్లో ఇదే స్ఫూర్తితో పని చేయాలని అధికారులను కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు అదనపు జిల్లా జడ్జి నారాయణ సెక్రటరీ లీగల్ సెల్ జగిత్యాల వెంకట మల్లిక్ సుబ్రమణ్య శర్మ శ్రీనిజ కొహిర్కార్, మేజిస్ట్రేట్, బార్ కౌన్సిల్ జగిత్యాల అధ్యక్షులు మరియు జగిత్యాల జిల్లా పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు పంపిణీ

-పేదింటి ఆడబిడ్డలకు అండగా కాంగ్రెస్ సర్కార్
- పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం
- పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు

జూలపల్లి,ప్రభాతవార్త:





జూలపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం కళ్యాణ లక్ష్మి ,షాది ముబారక్ చెక్కులను జూలపల్లి మండలంలోని పలు గ్రామాలకు చెందిన 49 మంది లబ్ధిదారులకు రూ.49 లక్షల 05 వేల 684 రూపాయల విలువగల చెక్కులను స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు అందజేశారు.ఈ కార్యక్రమంలో పుల్లూరి వేణుగోపాల్ రావు,గండు సంజీవ్,లోక జలపతి రెడ్డి,బొజ్జ శ్రీనివాస్,బండి స్వామి,ఈర్ల స్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

# సమాజంలో జర్నలిస్టుల పాత్ర ప్రత్యేకం

◆వార్తలతోనే జర్నలిస్టులకు గుర్తింపు◆ఛాంబర్ అఫ్ కామర్స్ ప్రెసిడెంట్ శ్రీనివాస్◆ఘనంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా వార్త సక్సెస్ మీట్

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

జర్నలిజంలో నూతన పద్ధతులను ఎప్పటికప్పుడు నేర్చుకోవాలని ఛాంబర్ అఫ్ కామర్స్ ప్రెసిడెంట్ చిట్టుమల్ల శ్రీనివాస్ అన్నారు..జర్నలిస్టులు పరిశోధనాత్మక కథనాలు రాయాలన్నారు.సమాజంలో జర్నలిస్టుల పాత్ర ప్రత్యేకం అని తెలిపారు.వార్త రీజనల్ మేనేజర్ జాగు వెంకట రత్నం ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా వార్త దినపత్రిక సక్సెస్ మీట్,ఆత్మీయ సమ్మేళనం 2025, బుధవారం కరీంనగర్ కెమిస్ట్రి భవన్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఛాంబర్ అఫ్ కామర్స్ ప్రెసిడెంట్ చిట్టుమల్ల శ్రీనివాస్ హాజరయ్యారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ జర్నలిస్ట్ లు అందరు ప్రజాసమస్యలపై నిరంతరం పోరాటం చేయాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంపై ఎల్ల వేళలా ముందుండే జర్నలిస్టులను సమాజం గుర్తిస్తుందన్నారు.సమాజంలో జర్నలిస్టుల పాత్ర చాలా గొప్పదన్నారు..జర్నలిస్టులు రాసే వార్తలతోనే వారికి సమాజంలో మంచి గుర్తింపు వస్తుందన్నారు..వార్త దినపత్రికకు అన్ని వేళల తన సహాయ సహకారాలను అందిస్తానని తెలిపారు..అనంతరం రీజినల్ మేనేజర్ రత్నం ఆధ్వర్యంలో జర్నలిస్టులకు అవార్డులు అందించి,శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి, కరీంనగర్ జిల్లాల బ్యూరోలు,ఆర్ సీలు,మండల రిపోర్టర్లు, యూనిట్ ఆఫీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.













# శిశుగృహ శిశువుల దత్తత

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**

కరీంనగర్ శిశు గృహాలో పెరుగుతున్న 6 నెలలు వయస్సున్న ఇద్దరు మగ శిశువులను విశాఖపట్నం, మేడ్చల్ మల్కాజ్గిరి చెందిన ఇద్దరు పిల్లలు లేని దంపతులకు కలెక్టర్ పమేలా సత్పతి చేతుల మీదుగా బుధవారం దత్తత ఇచ్చారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ దత్తత కార్యక్రమం సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు లేని దంపతులు చట్టబద్ధమైన దత్తత తీసుకోవాలన్నారు. అనాథ శిశువుల దత్తత, రక్త సంబంధీకుల నుండి దత్తత తీసుకోవాలనుకునే వారు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి,సి.డబ్ల్యూ.సి చైర్ పర్సన్ ధనలక్ష్మి శ్రీ, డిసిపిఓ పర్వీన్, ప్రొటెక్షన్ ఆఫీసర్ తిరుపతి,శిశు గృహ మేనేజర్ తేజస్వి, ఎల్ సిపిఓ రాజు,రాజ్ కుమార్, సాదినేని రమేష్ పాల్గొన్నారు.



# శ్రీవేంకటేశ్వర కళాశాలలో బతుకమ్మ సంబరాలు

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**

నగరంలోని శ్రీవెంకటేశ్వర జూనియర్ కాలేజీ విద్యాసంస్థల్లో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. చైర్మన్ మహిపాల్ రెడ్డి, బాలుర కళాశాల ప్రిన్సిపాల్ వరప్రసాద్ సార్, బాలికల కళాశాల ప్రిన్సిపాల్ రాంరెడ్డి, జాన్సన్ గ్లోబల్ ప్రిన్సిపాల్ సింహాచలం హరికృష్ణ, కోర ఎఎన్.సి పాటశాలల ప్రిన్సిపాల్ వంగల సంతోష్ రెడ్డి లు అమ్మవారికి పూజ నిర్వహించి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. రంగు రంగుల పువ్వుల బతుకమ్మలు పేర్చి సంప్రదాయ దుస్తులు ధరించి విద్యార్థినులు, ఉపాధ్యాయులు,పాఠశాల యాజమాన్యం విద్యార్థుల తల్లి తండ్రులతో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. డైరెక్టర్స్ మాట్లాడుతూ తెలంగాణాలో అతి పెద్ద పండుగ బతుకమ్మ అని రోజుకొక పేరుతో బతుకమ్మని తొమ్మిది రోజులు అభివర్ణిస్తారని తెలిపారు.ఈ నవరాత్రుల్లో బతుకమ్మని దుర్గా అమ్మవారిని ప్రతి ఒక్కరు భక్తి శ్రద్ధలతో కొలుస్తారని చివరగా అమ్మవారి ఆశీస్సులు అందరికి ఎల్లపుడు ఉండాలన్నారు.




# యువత మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు..

**తిమ్మాపూర్, ప్రభాత వార్త :**

తిమ్మాపూర్ మండలంలోని వాగేశ్వరి ఫార్మసీ కళాశాల లో ప్రపంచ ఫార్మసీ దినోత్సవాన్ని ఇండియన్ రెడ్డి క్రాస్ సొసైటీ కరీంనగర్ విభాగం చైర్మన్ కేశవరె డ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని,చదువు పై శ్రద్ధ పెట్టి ఉపాధి పై దృష్టి సారించాలని అన్నారు. అనంతరం కార్యదర్శి కృష్ణారెడ్డి మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా భావించి రక్తదానం చేయడానికి ముందుకు రావాలని దీనివల్ల అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న వ్యక్తిని కాపాడవచ్చని, రక్తదానంపై ఉన్న అపోహలను తొలగించవచ్చు అన్నారు. డాక్టర్ గీతా మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడగలిగేసి పి ఆర్ కార్డియో పల్మనరి రిసోర్సేషన్ అత్యవసర ప్రథమ చికిత్సలపై అవగాహన కల్పించారు. ఈ ప్రాణ రక్షణ పద్ధతులను విద్యార్థులు తప్పనిసరిగా నేర్చుకొని అత్యవసర పరిస్థితుల్లో వ్యక్తుల ప్రాణాలను కాపాడవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో. వాగేశ్వరి విద్యాసంస్థల ప్రధాన కార్యదర్శి డాక్టర్ గంద్ర శ్రీనివాస్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి డి. శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపల్ ఎం శ్రీనివాస్ రెడ్డి, వినోద్, సిహెచ్ ప్రకాష్ రెడ్డి, రేఖ ఠాగూర్,అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి పొన్నంకు పెండింగ్ బిల్లుల బకాయిలు వెంటనే చెల్లించాలని పోలీస్ అధికారుల సంఘం వినతి..

**తిమ్మాపూర్, ప్రభాత వార్త :**

గత సంవత్సరం జనవరి నుండి మా పోలీస్ డిపార్ట్మెంట్ కు రావలిసిన సరేండర్స్,అడిషనల్ సరేండర్స్, 2018 నుండి 2023 వరకు పీఅర్సీ, జిపిఎఫ్ బకాయిలు అన్ని డిపార్ట్మెంట్ లకు చెల్లించి మా పోలీస్ డిపార్టుమెంటుకు చెల్లించలేదని వెంటనే చెల్లించాలని పోలీస్ అధికారులు సంఘము అధ్యక్షులు యం సురేందర్ ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ కు వినతి పత్రం అందజేయటం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా పండుగకు చెల్లించి మా పోలీస్ కుటుంబాల్లో ఆనందం నింపాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తులా శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు ఎస్. రవికాంత్,సాగర్ తదితరులు పాల్గొన్నారు



# కరీంనగర్ వార్త

## మున్సిపల్ కమీషనర్‌పై దాడికి నిరసనగా.. నల్లబ్యాడ్జీలతో నిరసన..

### మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

రాష్ట్రంలో పట్టణాల అభివృద్ధికి తోడ్పడే మున్సిపల్ అధికారులపై దాడికి పాల్పడుతున్న రాష్ట్ర ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదంటూ జమ్మికుంట మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. బుధవారం మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్ కమీషనర్ ప్రవీణ్‌రెడ్డిపై మాజీ ప్రజా ప్రతినిధి దాడికి పాల్పడిన సంఘటన శోచనీయమని, అలాంటి వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్, మున్సిపల్ అధికారులు నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కమీషనర్ అయాజ్ మాట్లాడుతూ మున్సిపల్ అభివృద్ధికి అహర్నిశలు కష్టపడే ఒక అధికారిపై



బూతులతో దాడి చేయడం సరైనది కాదని, అధికారితో ఎలా ప్రవర్తించాలో తెలియని వ్యక్తులపై తక్షణమే ప్రభుత్వం, ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. మున్సిపల్ అధికారులపై, సిబ్బందిపై దాడి పునారవృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, మహబూబ్‌నగర్ కమీషనర్‌పై దాడి చేసిన వ్యక్తిపై నాన్ బెయిలెబుల్ అరెస్టు చేయాలని కమీషన్ అయాజ్ ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేసారు. పగలు అనక, రేయి అనక ప్రజల కోసం, పట్టణ అభివృద్ధి కోసం కష్టించి పనిచేసే మున్సిపల్ డిపార్ట్‌మెంట్‌పై ఇలాంటి దాడి చేసిన వ్యక్తిపై భవిష్యత్తులో ఎన్నికల్లో పోటీ చేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, లేని యెడల ఈ పోరాటం ఉధృతం చేస్తామని, మున్సిపల్ కమీషనర్ ప్రవీణ్ రెడ్డి వెంట జమ్మికుంట మున్సిపల్ అధికారులు, రాష్ట్ర మున్సిపల్ కమీషనర్ల అసోసియేషన్ ఉందని, దాడికి ఆయనకు వారందరి పక్షాన సంఘీభావం తెలిపారు. దాడి చేసిన వ్యక్తిపై ఎటువంటి ఆలోచన లేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్ డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఏఈ వికాస్, జెఎవో రాజశేఖర్‌రెడ్డి, టిపిబివో దీపిక, సీనియర్ అసిస్టెంట్లు భాస్కర్, వాణి, సానిటరీ ఇన్‌స్పెక్టర్ మహేస్, వార్డు ఆఫీసర్లు, సిబ్బంది పలువురు పాల్గొన్నారు

## మహిళ వైద్యుల బతుకమ్మ సంబురాలు

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**

కోరుట్ల పట్టణంలో కావేరి గార్డెన్ లో ఆబ్ టెట్రిక్స్, చైనాకాలజిస్ట్ అసోసియేషన్ ఆద్వర్యంలో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. కెఎంఓజిఎస్ అధ్యక్షులు డాక్టర్ స్వేతి అనూప్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ మహిళలు అందరూ విశేషంగా జరుపుకొనే పండగన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలను కొనసాగించాలని మహిళలను కోరారు. కోరుట్ల మెట్పల్లి ప్రాంత మహిళలకు మహిళ డాక్టర్లు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు జ్యోష్ణ, శృతి, శ్రీలత, ప్రియాంక రేగొండ, అనురాధ, విజయశ్రీ, గీత ఇంద్రనీల్, హర్షిత, అర్చన, మానస, మాధురి, దీప్తిరెడ్డి, మధుశ్రీ లు పాల్గొన్నారు.

# పదిహేనేళ్లుగా నియోజకవర్గాన్ని భ్రష్టుపట్టించారు..!

## - ఎమ్మెల్యే కడియం శ్రీహరి

*రఘునాథపల్లి, సెప్టెంబరు 24 ప్రభాతవార్త :*

15ఏళ్ళు అవినీతి, అక్రమాలతో, చిల్లర పనులు, చిలిపి చేష్టలతో స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గాన్ని భ్రష్టు పట్టించారని స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. రఘునాథపల్లి మండలకేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్, సీఎం సహాయనిధి చెక్కుల పంపిణి కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై మండలానికి సంబందించిన 46మంది కల్యాణ లక్ష్మీ లబ్ధిదారులకు 46లక్షల 05వేల 336రూపాయల విలువగల చెక్కులను, 32మంది సీఎం సహాయనిధి లబ్ధిదారులకు 12లక్షల 51వేల రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు పంపిణి చేశారు. అనంతరం రఘునాథపల్లి మండలం కన్నాయిపల్లి గ్రామం నుండి లోనే శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన పలువురు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ 15ఏళ్ళు ఎమ్మెల్యేగా అధికారపార్టీలో ఉండి నియోజకవర్గ అభివృద్ధికి ఎంచేశారో ఆత్మవిమర్శ చేసుకోవాలని సూచించారు. నియోజకవర్గ అభివృద్ధిని గాలికి వదిలేసి చిల్లర పనులు, చిలిపి చేష్టలతో, అవినీతి, అక్రమాలతో స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గాన్ని భ్రష్టు పట్టించారాని ఆరోపించారు. పేద ప్రజల సంక్షేమానికి పెద్ద పీటవేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని, అవినీతిరహితంగా సంక్షేమ పథకాల అమలును ప్రజలకు అందజేస్తానని, ప్రతీది రాజకీయం చేయాలనీ చౌకబారు విమర్శలు చేస్తున్నారని దుయ్యబట్టారు. కేవలం 21నెలలలో 1026కోట్ల అభివృద్ధి నిధులు తీసుకువచ్చాని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్‌రెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, తహసీల్దార్ ఫణి కిషోర్, ఎంపీడివో గార్లపాటి శ్రీనివాస్, ఏవో, ఇతర అధికారులు, మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.




# జనగామ రెడ్డి మగువా కిట్టి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు

*జనగామ టౌన్, సెప్టెంబరు 24 ప్రభాతవార్త :*

జనగామ జిల్లాకేంద్రంలో బతుకమ్మ పండుగ వేడుకలను మహిళలు రోజురోజుకు ఉత్సాహంగా పాల్గొని ఘనంగా నిర్వహిస్తున్నారు. తొమ్మిదిరోజుల బతుకమ్మ పండుగలో భాగంగా "జనగామ రెడ్డి మగువా కిట్టి " ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని జూబ్లీగార్డెన్‌లో నాల్గవ రోజున నానబియ్యం బతుకమ్మ వేడుకను ఘనంగా నిర్వహించారు. నాల్గవరోజు నానబియ్యం బతుకమ్మరోజున బతుకమ్మను రంగురంగుల పువ్వులతో అందంగా అలంకరించి బతుకమ్మ శిఖరంపై గౌరమ్మను పెడతారు. మహిళలు సాంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మ చుట్టూ ఆటపాటలతో నృత్యాలు, కోలాటాలతో గౌరమ్మను కొలుస్తారు. అనంతరం బతుకమ్మను నిమజ్జనం చేస్తారు. కాగా, నాల్గవరోజు నానబియ్యం బతుకమ్మ పండుగ ప్రకృతి అందాన్ని, స్త్రీల శక్తిని తెలియచేస్తుంది. ఈరోజు బతుకమ్మ పండుగకు నైవేద్యంగా నానబియ్యాన్ని సమర్పిస్తారు. కార్యక్రమంలో తాడూరి మమత, గోదల రమాదేవి, ఆమెడపు హైమా, గొట్టం రాధిక, గొట్టం స్వప్న, మాసాపేట సునీత, చారబుడ్ల కవిత, చల్ల కవిత, రొండ్ల కళ్యాణి, గోలి మంజుల, గుండా స్వాతి, చామకూర స్వప్న, గాడిపల్లి నళిని, ఆలేటి మున్ని, మందాడి జ్యోతిర్మయి, జిల్లేల సువర్ణ, అహల్య, లక్ష్మీ, సంధ్య తదితరులు పాల్గొన్నారు.



# కరుణా రెడ్డికి డాక్టరేట్ పట్టా..

*బచ్చన్నపేట, సెప్టెంబరు 24 ప్రభాతవార్త :*

జనగాం జిల్లా బచ్చన్నపేట మండలం కట్కూర్ గ్రామవాసి కరుణారెడ్డి కూకట్‌పల్లిలోని జెఎన్‌టియుహెచ్ హైదరాబాద్ కెమిస్ట్రీలో ఫుల్ టైం పరిశోధనచేసి ఇంటర్నేషనల్ జర్నల్స్ పబ్లికేషన్స్ లో ప్రచురణ పొంది పిహెచ్‌డి థీసెస్ సమర్పించగా, మూల్యాంకన అంతరం ఇంటర్వ్యూ నిర్వహించి డాక్టరేట్ పొందడానికి అర్హత సాధించారు కరుణారెడ్డి. " డిజైన్ సింథసిస్ అండ్ క్యారెక్టరైజేషన్ ఆఫ్ ఇండోల్ థైజోలోపిరిడిన్ బెసుడ్ హెట్రోసైకిలిక్ కాంపౌండ్స్ అండ్ థైర్ బయోలాజికల్ సైన్స్" అనే అంశంపై ప్రో. చిట్టిరెడ్డి వెంకటరమణరెడ్డి పర్యవేక్షణలో పిహెచ్‌డి పూర్తయింది. 14వ స్నాతకోత్సవంలో పిహెచ్‌డి పట్టా తీసుకొనున్నారు. కరుణరెడ్డి జెఎన్‌టియుహెచ్ యూనివర్సిటీ క్యాంపస్‌లో ఎమ్మెస్సీ ఆర్గానిక్ కెమిస్ట్రీ చదివి యూనివర్సిటీ టాపర్‌గా నిలిచి 7వ స్నానకోత్సవంలో గోల్డ్ మెడల్ తీసుకుంది. యూనివర్సిటీ టాపర్ అయినందున డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ భారత ప్రభుత్వం వారు ప్రతిష్టాత్మకమైన ఇన్స్పైర్ ఫెలోషిప్ అవార్డ్ కోసం ఎంపిక చేశారు. డిఎస్‌టి ఫెలోషిప్‌తో ఐదు సం.రాల పాటు కెమిస్ట్రీలో పరిశోధన చేశారు. కరుణ రెడ్డి భర్త రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు, జెఎన్‌టియు హెచ్ రాష్ట్ర చైర్మన్ డా. శాడగొండ కరుణాకర్‌రెడ్డి కూడా గణితశాస్త్రంలో పిహెచ్‌డి ని 2014 సం.లోనే ఇదే జెఎన్‌టియుహెచ్ నుండి పట్టా తీసుకున్నారు. భార్య భర్తలు ఇద్దరు ఒకటే జెఎన్‌టియుహెచ్ నుండి పట్టాలు తీసుకోవడం విశేషం. కరుణారెడ్డికి డాక్టరేట్ రావటం పట్ల జెఎన్‌టియుహెచ్ ఉన్నతాధికారులు, డిపార్ట్మెంట్ ఆచార్యులు ఉద్యోగులు, కుటుంబ సభ్యులు, వివిధ విద్యార్థి సంఘాలు, మిత్రబృందం, గ్రామస్తులు, హర్షం వ్యక్తం చేశారు.



# సత్రం కాలనీ అంగన్వాడీకేంద్రంలో బతుకమ్మ వేడుకలు

*జనగామ టౌన్, సెప్టెంబరు 24 ప్రభాతవార్త :*

జనగామ జిల్లాకేంద్రంలోని సత్రంకాలనీ అంగన్వాడీ కేంద్రంలో పోషణమాసం సందర్భంగా బతుకమ్మ వేడుకలను ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా వివిధ రకాల ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, పూలతో అందమైన బతుకమ్మలు ఇచ్చి గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలతో కలిసి బతుకమ్మలు ఆడిపించినట్లు సిడిపిఓ సత్యవతి తెలిపారు. అనంతరం సీడీపీవో సత్యవతి మాట్లాడుతూ పోషకాహారంపై అవగాహన కల్పిస్తూ ఉబకాయం చిన్నప్పటినుండే పిల్లల రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఈసందర్భంగా ఊబకాయంరాకుండా నూనె, ఉప్పు, చక్కెర, వాటిని చాలావరకు తగ్గించాలని సూచించారు. చిరుధాన్యాలు తీసుకోవాలని సూచించారు. గర్భిణిగా ఉన్నప్పటినుండి పిల్లలురెండు సంవత్సరాల వరకు ప్రత్యేకమైన వెయ్యిరోజులు చాలా జాగ్రత్తగా తీసుకోవాలని, పిల్లల పోషకాహారంపై శ్రద్ధ వహించాలని తెలియచేశారు. కార్యక్రమంలో సూపర్వైజర్ పూర్ణిమ, అంగన్వాడి టీచర్లు వేముల స్వర్ణలత, శ్రీజయ, రజిత, అంజుమ్, గర్భిణీస్త్రీలు, బాలింతలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు




హుజూరాబాద్ వార్త

# ప్రజల భద్రతే... మా బాధ్యత..

## - ఎస్ఐ చెన్నకేశవులు

*బచ్చన్నపేట, సెప్టెంబరు 24 ప్రభాతవార్త :*

ప్రజలు ఎలాంటి ఆపదలో ఉన్నా పోలీసుశాఖకు సమాచారం ఇవ్వాలని,



ప్రజల భద్రతనే పోలీస్‌ల బాధ్యత అని బచ్చన్నపేట మండల ఇన్చార్జి ఎస్ఐ చెన్నకేశవులు అన్నారు. బుధవారం యువత, ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు అలవాట్లు నేర్చుకోవద్దని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, భవిష్యత్తులో అందరికీ ఆదర్శంగా ఉండే బాధ్యత నేటి యువతకే ఉన్నదన్నారు. ప్రజలు ప్రమాదకరమైన విషయాలలో జాగ్రత్తగా ఉండాలని, ఎలాంటి ఇబ్బందులు ఏర్పడిన నేరుగా పోలీస్‌స్టేషన్ కానీ వందకు కానీ ఫోన్ చేస్తే అందుబాటులో ఉండి న్యాయం చేస్తామన్నారు. ఫ్రెండ్లీ పోలీస్ ద్వారా ప్రజలు అందరూ సేవలు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది నర్సిరెడ్డి, నవీన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఒకేషనల్ ఎడ్యుకేషన్ ఇంటర్న్‌షిప్

*రఘునాథపల్లి, సెప్టెంబరు 24 ప్రభాతవార్త :*

రఘునాథపల్లి మండలంలోని వెల్ది ఆదర్శ పాఠశాల కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు తెలంగాణ సమగ్ర శిక్ష ఆదేశాల మేరకు



దసరా సెలవులలో ఈనెల 22 నుండి అక్టోబర్ 1 వరకు పదిరోజుల పాటు ఒకేషనల్ లెవెల్-4 ఇంటర్న్ షిప్ చేయాల్సి ఉంది. కాగా, వెల్ది ఆదర్శ పాఠశాల విద్యార్థులకు ఈ ఇంటర్న్‌షిప్ శిక్షణ జనగామ జిల్లా కేంద్రంలోని స్వామి జిమ్ అండ్ ఫిట్నెస్ సెంటర్, ఫ్రెండ్స్ డిజిటల్ స్టూడియోలలో ఈనెల 22న ప్రారంభించారని కళాశాల ప్రిన్సిపల్ పాలకుర్తి శ్రీధర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రెగ్యులర్ క్లాసెస్‌తోపాటు ఇలాంటి ఇంటర్ షిప్ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం వలన విద్యార్థుల ప్రాక్టికల్ నాలేడ్జ్ పెంచుకోవడానికి ఎంతగానో ఉపకరిస్తుందని, వ్యాయామ విద్య శిక్షకులు స్వామి, వ్యాయామ విద్య, క్రీడల శిక్షకులు వాసుదేవ్, డిజిటల్ విద్యశిక్షకులు వినోద్ కుమార్, మీడియా ఎంటర్టైన్మెంట్ ట్రైనర్ రేణుక ఆధ్వర్యంలో ఈ శిక్షణ కొనసాగుతున్నదని ప్రిన్సిపాల్ శ్రీధర్ తెలియజేశారు. దసరా సెలవులు ఈ శిక్షణ ద్వారా మాకు చాలా ఉపయోగకరంగా మారాయని విద్యార్థులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# పదేళ్లు పేదలను వంచించిన బిఆర్ఎస్ ప్రభుత్వం

-ఏడాదిన్నరలోనే అనేక సంక్షేమ పథకాలు చేపట్టాం
-రోజుకు 18 గంటలు ప్రజల కోసం పని చేస్తున్నా
-పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



గత పదేళ్లు బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు ఇల్లు, రేషన్ కార్డులు ఇవ్వకుండా వంచించిందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. పెద్దపల్లి మండలం అందుగులపల్లి, దేవునిపల్లి గ్రామాల్లో బుధవారం రూ.28 లక్షల రూపాయలతో పలు డ్రైనేజీలు, సిసి రోడ్లకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇండ్ల మంజూరీ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అందుగులపల్లి రాజీవ్ రహదారి నుండి దేవునిపల్లి గ్రామాలను



అనుసంధానం చేస్తూ రూ.5 కోట్లు మంజూరు చేసి బిటి రోడ్డు నిర్మించడం జరుగుతుందని అన్నారు. సంవత్సరంన్నర కాలంలోనే అనేక సంక్షేమ పథకాలను చేపట్టిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. పేదల కళ్ళల్లో ఆనందం చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు కల్పిస్తామని అన్నారు. తాను 24 గంటల్లో 18 గంటలు ప్రజల కోసం నిర్విరామంగా పనిచేస్తున్నానని, ఈ విషయాన్ని ప్రజలు గుర్తించాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోను కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులను ఎన్నుకుంటే అభివృద్ధి,సంక్షేమ పథకాలను మరింత ముందుకు తీసుకువెళ్లే వీలు ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నిలబెట్టే అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అరె సంతోష, సందనవేణి రాజేందర్, చింతపండు సంపత్, బొక్కల సంతోష్, అర్కుటి సంతోష్, దొడ్డటి రాజయ్య, గౌస్, సాగర్, లక్ష్మణ్, అశోక్ తదితరులున్నారు.

పెద్దపల్లి వార్త

# సింగరేణి కార్పొరేట్ జిఎంకు సన్మానం

గోదావరిఖని, ప్రభాతవార్త:



ఈ నెలా చివరన ఉద్యోగ విరమణ పొందనున్న సింగరేణి కొత్తగూడెం కార్పొరేట్ ఎనర్జీ మేనేజ్‌మెంట్ వర్క్‌షాప్స్ జిఎం ఫిట్స్ జరల్డ్ జేసురత్నంను ఆర్జీ 1 జిఎం కార్యాలయం ఆవరణలో బుధవారం ఘనంగా సన్మానించారు. సింగరేణి ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్ అధ్యక్షతన కార్పొరేట్ ఎనర్జీ మేనేజ్‌మెంట్ వర్క్‌షాప్స్ జిఎం ఫిట్స్ జరల్డ్ జేసురత్నంకు వివిధ డిపార్ట్‌మెంట్‌ల ఉన్నతాధికారులు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి సన్మానించి, జ్ఞాపికలు అందజేసి వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎజిఎం ఐఇడి ఆంజనేయులు, ఏరియా ఇంజనీర్ రాంమోహన్ రావు, డిజిఎం వర్క్‌షాప్ జితేందర్‌సింగ్, సిఎంఓఎ ప్రతినిధి కోలా మల్లేష్, అధికారులు లక్ష్మి రాజు, రాందాస్ బీమా, మోహన్ రావు, క్రాంతి, రాకేష్, వేణు తదితరులున్నారు.

# సింగరేణి కాంట్రాక్టు కార్మికులను అవమానించారు

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి సాధించిన లాభాల్లో రూ.500 పెంచి కాంట్రాక్టు కార్మికులను అవమానించారని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జెఏసి నాయకులు వేల్పుల కుమారస్వామి, తోకల రమేష్, కె.విశ్వనాథ్, మద్దెల శ్రీనివాస్‌లు మండిపడ్డారు. గోదావరిఖనిలోని సిఐటియు కార్యాలయంలో జెఏసి సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణిలో లాభాలకు కారకులు ఎవరని ప్రశ్నించారు. సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల రెక్కల కష్టంతో వచ్చిందని గుర్తుంచుకోవాలన్నారు. సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులు మరొక్కసారి ఎవరో వస్తారు... ఏదో చేస్తారు అని మోసపోతే గిట్టని ఉంటదని అన్నారు. ఇప్పటికైనా కాంట్రాక్ట్ కార్మికులు పోరాటం తప్ప మరొక్క మార్గం లేదని, ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. నేడు రామగుండం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టనున్నట్లు, కాంట్రాక్టు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని అన్నారు.

# విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాలి

నగర డిప్యూటీ కమిషనర్ ఎన్.వెంకటస్వామి

గోదావరిఖని, ప్రభాతవార్త:

స్వచ్ఛతా ప్రమాణాల పట్ల విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాలని రామగుండం కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి అన్నారు. బుధవారం గోదావరిఖని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రాంగణంలో బుధవారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటిస్తే అనారోగ్యాలు దరిచేరవని అన్నారు. చెత్తను రీ సైకిలింగ్ చేయడానికి అనుకూలంగా తడిచెత్త , పొడి చెత్తగా వేరు చేసే పద్ధతులను విద్యార్థులకు వివరించి వారితో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సంజీవ్, సానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్, సానిటరీ జవాన్ అశోక్, ఎకో వారియర్స్ ప్రతినిధులు శివ కృష్ణ, కరుణాకర్, మహేందర్, కళాశాల అధ్యాపకులు, మెప్మా ఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టులు నోటీసుల విషయంలో ఆందోళన పడాల్సిన అవసరం లేదు

-టియుడబ్ల్యూజెఐజెయు రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్

పెద్దపల్లి, ప్రభాతవార్త:



జర్నలిస్టులు నోటీసుల విషయంలో ఆందోళన పడాల్సిన అవసరం లేదని టియుడబ్ల్యూజెఐజెయు రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్, జిల్లా అధ్యక్షులు మల్లావర్జుల వంశీ విద్యానంద్, ప్రధాన కార్యదర్శి నారాయణదాసు అశోక్ అన్నారు. గత రెండు మాసాలుగా జిల్లాలోని పాత్రికేయులు వ్రాసిన పలు కథనాలపై కలెక్టర్ కార్యాలయం నుండి డిపిఆర్ఓ ద్వారా పలువురు పాత్రికేయులకు నోటీసులు అందాయి. ఈ విషయంపై బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షని యూనియన్ ప్రతినిధి బృందం కలిసింది. ఈ అంశంపై కలెక్టర్‌తో సుధీర్ఘంగా చర్చించారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు. సమాచార లోపం వల్ల నోటీసులు పంపడం జరిగిందని, నోటీసులపై జర్నలిస్టులు ఎవరు వివరణ ఇవ్వాల్సిన అవసరం లేదని కలెక్టర్ హామీ ఇచ్చారని తెలిపారు. అదేవిధంగా జర్నలిస్టుల ఇండ్లు, ఇంటి స్థలాలపై మరో సారి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని, దసరా పండుగ తర్వాత ఇండ్ల స్థలాలపై చర్చిస్తామని తెలిపారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎథిక్స్ కమిటీ కన్వీనర్ పోతరాజు సమ్మయ్య, జిల్లా సహాయ కార్యదర్శి ఎండి గౌస్ పాషా, జర్నలిస్టు రవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**గోదావరిఖని, ప్రభాతవార్త:** గోదావరిఖని యూనివర్సిటీ పీజీ కళాశాలలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆవిర్భావ దినోత్సవం వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ వై.ప్రసాద్ మాట్లాడుతూ జాతీయ సేవ పథకం ద్వారా వాలంటీర్లు క్రమశిక్షణ, సమాజ శ్రేయస్సు కోసం పాల్పడాలన్నారు. అదేవిధంగా



వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. మారుతున్నటువంటి సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులు తెలుసుకోవాలన్నారు. దేశభక్తి, సేవా భావాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ రవి, డాక్టర్ సుధా, డాక్టర్ అంబిక, వాలంటీర్లు ఉన్నారు.

# రాష్ట్ర స్థాయి పోటీలకు అప్పన్నపేట జడ్పిహెచ్ఎస్ విద్యార్థి ఎంపిక

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి మండలం అప్పన్నపేట జడ్పిహెచ్ఎస్‌లో 9వ తరగతి చదువుతున్న వి.సాయినాథ్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యాడు. జిల్లా స్థాయిలో అత్యంత ప్రతిభ కనబరిచిన వి.సాయినాథ్ రాష్ట్రస్థాయి కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 25 నుంచి 27 వరకు నిజామాబాద్‌లో జరుగనున్న పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా విద్యార్థిని ఎంఇఓ సురేందర్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సట్టు పురుషోత్తం, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ వేల్పుల సురేందర్, ఉపాధ్యాయులు అశోక్, కనకయ్య, శ్రీదేవి, రాజేశ్వరరావు, ఎల్. శ్రీనివాస్, వాసంతి, జ్యోతి శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్, మంజుల, పద్మ అభినందించారు.

# డిఎం అండ్ హెచ్ఓ తనిఖీలు

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరిఖనిలోని స్కానింగ్ సెంటర్లను జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ వి.వాణిశ్రీ బుధవారం తనిఖీ చేశారు. స్కానింగ్ కేంద్రంలా రికార్డ్స్ నిర్వహణ, ఫారం ఎఫ్‌లను పరిశీలించారు. ఈ రికార్డ్స్‌లను, స్కానింగ్ మెషిన్ స్టోరేజ్ డేటాను 2 సంవత్సరంల వరకు స్టోరేజ్ చేయాలని అన్నారు. గర్భస్థ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం ప్రకారం లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన వారికి, చేయమని కోరిన వారికి 3 సంవత్సరాల వరకు జైలు శిక్ష, రూ.10 వేల వరకు జరిమానా విధించబడుతుందని హెచ్చరించారు. ప్రతి నెల స్కానింగ్ సెంటర్స్ ఫారం ఎఫ్‌లను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో ఇవ్వాలన్నారు.

# రెండు సంక్షేమ పథకాలకు పచ్చ జెండా ఊపిన రాష్ట్ర ప్రభుత్వం

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరో రెండు సరికొత్త సంక్షేమ పథకాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. తెలంగాణ రాష్ట్రంలో మైనార్టీస్ టిజి ఎంఎఫ్సి సహాయం కింద, ఫఖీర్, దూదేకుల, ఇతర నిరుపేద ముస్లిం వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతకు ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన (మహిళలకు మాత్రమే ), రేవంత్ అన్నా కా సహారా మిస్కీను కే లియే పథకం ద్వార ద్విచక్ర వాహనాలు, విద్యుత్ ఆధారిత ద్విచక్ర వాహనాల పంపిణీ ద్వార ఆర్థిక పురోగతి పెంపోదించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన రెండు పథకాలను ప్రారంభించినట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఎం.సర్దార్ సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన పథకం.ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన“ జిల్లాలలో మైనారిటీ మహిళలకు (వితంతువులు, విడాకులు పొందిన వారు, అనాధలు మొదలైన వారు) మాత్రమే ఒక్కసారిగా 50,000 రూపాయల ఆర్థిక సహాయం అందించ బడుతుందన్నారు. ఈ పథకం కింద చిన్న వ్యాపారాలు, వీధి వ్యాపారాలు మొదలైన వాటికి ప్రోత్సాహం ఉంటుందని తెలిపారు. రేవంత్ అన్నా కా సహారా మిస్కీను కే లియే పథకం. అర్హత కలిగిన మైనారిటీ లబ్ధిదారులకు ద్విచక్ర వాహనాలు, విద్యుత్ ఆధారిత ద్విచక్ర వాహనాల రూపంలో ఒకేసారి నిధులు అందజేయడం ద్వారా ఆర్థిక సహాయం అర్హత కలిగిన మైనారిటీ అభ్యర్థులకు ఒక్కొక్కరికి 1,00,000 విలువ గల ద్విచక్ర వాహనాలు, విద్యుత్ ఆధారిత ద్విచక్ర వాహనాలు మంజూరు చేయబడ తాయన్నారు. ములుగు జిల్లాలో అర్హత మరియు ఆసక్తి కలవారు ఓబిఎంఎంఎస్ ఆన్ లైన్ పోర్టల్ https://tgobmmsnew.cgg.gov.in ద్వారా దరఖాస్తులు నమోదు చేసుకోవాలని సూచించారు. ఆన్లైన్ రిజిస్ట్రేషన్ల ప్రారంభ తేదీ :19.09.2025, ఆన్లైన్ రిజిస్ట్రేషన్ల ముగింపు తేదీ: 06.10.2025 అర్ధరాత్రి. అర్హతా ప్రమాణాలు : దరఖాస్తుదారు ఫఖీర్/ దూదేకుల/ దుర్బల ముస్లిం సమాజానికి చెందినవారై ఉండాలి.వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాలుకు సంవత్సరానికి 1,50,000, పట్టణ ప్రాంతాలుకు సంవత్సరానికి 2,00,000. చిరునామా రుజువుగా (తప్పనిసరి) దరఖాస్తుదారుని ఆధార్ కార్డు మరియు రేషన్ కార్డు / ఆహార భద్రతా కార్డును జతపరచాలి. ధరఖాస్తుదారుడి వయస్సు 21 నుండి 55 సంవత్సరాల మధ్య ఉండాలి. (వయస్సు రుజువుగా ఓటరు గుర్తింపు కార్డు/ఆధార్ కార్డు) తప్పనిసరి.ధరఖాస్తుదారుడు డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలి.మోపెడ్లు /బైక్ /ఈ బైక్ రూపంలో ఒకేసారి గ్రాంట్ ఒక కుటుంబానికి మాత్రమే ఇవ్వ బడుతుంది. గత 5 సంవత్సరాలుగా మైనారిటి కార్పొరేషన్ / ప్రభుత్వం నుండి సబ్సిడీని పొందిన వ్యక్తులు, వారి కుటుంబ సభ్యులు ఈ పథకానికి అనర్హులు. ఇతర వివరాలకు 9989661146/ 7989022063 చరవాణి నెంబర్లను సంప్రదించగలరని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ఎం.సర్ధార్ సింగ్ తెలిపారు.

# హత్య కేసులో నిందితుడు అరెస్ట్.

**వెంకటాపురం ప్రభాత వార్త,**

అన్నను హత్య చేసిన తమ్ముడు ఉదంతం జిల్లావ్యాప్తంగా కలకలం సృష్టించిన సంగతి పాఠకులకి తెలిసిందే. మానవత్వాలను మంట గల్పుతూ, అన్నదమ్ముల అనుబంధానికి నీళ్లు వదిలిన తమ్ముడు గొంది సాంబశివరావు పై వెంకటాపురం పోలీస్ స్టేషన్లో మర్డర్ కేసు సెప్టెంబర్ 22 న నమోదయింది. ఈ కేసు దర్యాప్తులో భాగంగా నిందితులు మాధవరావు కోసం వెతుకుతున్న క్రమంలో చిరుతపల్లి గ్రామంలో తన స్వగృహంలో ఉన్నాడనే విశ్వసనీయ సమాచారంతో బుధవారం రోజు (సెప్టెంబర్ 24) న వెంకటాపురం సిఐ, ఎస్సై, పోలీస్ సిబ్బంది నిందితుడు ఇంటికి వెళ్లి పట్టుకుని విచారించగా, హత్యా నేరం ఒప్పుకున్నాడు. ఈ క్రమంలో విచారణ అధికారి వెంటనే ఇద్దరు ప్రభుత్వ అధికారులను పంచులుగా నియమించి వారు సమక్షంలో నిందితుడిని విచారించగా అతడు నేరం ఒప్పుకున్నాడు.అయితే నిందితుడు గత కొద్ది నెలలుగా మద్యం తాగుతూ ఏ పని చేయకుండా అప్పులు చేసి ఉన్నాడని,అందువల్ల అతను ప్రస్తుతం మృతుడైన గొంది మాధవరావు ఉంటున్న ఇంట్లో సగభాగం తనకు వస్తుందని



అది ఇవ్వాలని, వారసత్వంగా తన వాటాకి వచ్చిన భూమిని అమ్ముకోవడానికి తన అన్న అయిన గొంది మాధవరావు, అతని అక్క చెల్లెలు సంతకం చేయాలనే విషయమై వారి మధ్య తరచూ గొడవలు జరుగుతుండేవి. వారసత్వం గా వచ్చిన భూమి ఎవరికి వారు పట్టా చేయించుకున్నప్పటికీ భూమి అంతా ఒకే చోట ఉన్నది.ఈ భూమి తగాదా విషయంలో గొంది మాధవరావుని చంపి అడ్డు తొలగిస్తే తప్ప తన వాటాగా వచ్చిన భూమిని అమ్మటం కుదరదని దురుద్దేశముతో సెప్టెంబర్ 22 మధ్యాహ్నం సుమారు 01:00 గంటలకు తన అన్న ఇంట్లో ఒంటరిగా ఉండటం చూసి అతడితో భూమి అమ్మడం తో పాటు ఇంట్లో సగభాగం ఇవ్వాలి అని బెదిరించగా దానికి మృతుడు ఒప్పుకోకపోవడంతో వారి మధ్య గొడవ జరిగిన క్రమంలో నింది తుడు తన ఇంట్లో ఉన్న ఇనుప గడ్డపారతో ప్రక్కటేముకలపై కొట్టగా మృతుడు తనను తాను రక్షించుకోవడం కోసం ఇంట్లో నుండి బయటికి పారి పోతుండగా అన్నను వెంబడించి ఇంటి ముందు ఆవరణలో తలపై మూడు సార్లు గడ్డపారతో కొట్టగా తల ఎడమ పక్క కణత పగిలి రక్త గాయంతో మెదడు బయటికి రావడంతో అక్కడికక్కడే చనిపోగా, ఇంతలో చుట్టూ ప్రక్కల వారు అటు వైపుగా రావడం గమనించిన నిందితుడు అక్కడి నుండి ఆ గడ్డపార తీసుకొని పారిపోయి అదే బజారులో చివరలో ఉన్న అతని ఇంటి దగ్గర గడ్డపారను దాచి పోలీసులకు దొరకకుండా తిరుగుతున్నాడు. ఈరోజు నిందితుని సమాచారం తెలుసుకొని పోలీసు వారు అతని పట్టుకొని విచారించగా పై విషయాలు చెప్పి మృతుడిని చంపడానికి ఉపయోగించిన ఇనుప గడ్డపారను చూపగా పోలీస్ వారు పంచుల సమక్షంలో ఆ ఇనుప గడ్డపారని స్వాధీనం చేసుకొని నిందితుడిని జుడిషియల్ రిమాండ్ కు పంపించారు.ఈ నిందితుడిని వెంటనే పట్టుకోవడంలో ప్రతిభ చూపించిన సి.ఐ వెంకటాపురం, ఎస్.ఐ వెంకటాపురం వారిని, సిబ్బందిని అభినందించటం జరిగింది.

# ములుగు సెక్టార్ పరిధిలో ఘనంగా పోషణ మాసం కార్యక్రమం

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.**

ములుగు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ములుగు సెక్టార్ ఎస్సి కాలనీ అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ ములుగు సెక్టార్ పరిధిలో ఉన్న అంగన్ వాడీ టీచర్ల ఆధ్వర్యంలో బుధవారం పోషణ మాసం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ ములుగు ప్రాజెక్ట్ సిడిపిఓ శిరీష హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా సిడిపిఓ శిరీష మాట్లాడుతూ..స్త్రీ శిశు,వృద్ధుల సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లలకు,గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పోషణ మాసం సందర్భంగా పౌష్టికాహారం తీసుకోవడం వల్ల కలిగే ఉపయోగాల గురించి వివరించాలని సూచించారు.ఐసిడిఎస్ అంగన్వాడీ కేంద్రాల్లో ప్రతి రోజూ ప్రభుత్వం ఆరోగ్య లక్ష్మి ద్వారా అందిస్తున్న పౌష్టికాహారం అందించడం జరుగుతుందని,ఆరోగ్య లక్ష్మి ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని లాభోక్తులు తప్పనిసరిగా తీసుకోవాలని కోరారు.పౌష్టికాహారం ఉత్పత్తులపై అవగాహన కల్పించారు. అదేవిధంగా స్థానికంగా ఉన్న ఆహార పదార్థాలతో పౌష్టికాహారాన్ని తయారు చేసుకోవాలని గర్భిణీ స్త్రీలకు,తల్లులకు సూచించారు.ఈ పోషణ మాసంలో భాగంగా సామ్ మామ్ పిల్లలను సైతం గుర్తించి వారికి సరైన పోషకాహారం అందించాలని తెలిపారు.పోషణ మాసం కార్యక్రమం సందర్భంగా అంగన్వాడీ టీచర్లు తయారు చేసిన ఆహార పదార్థాలను ప్రదర్శించారు. ఇవి అక్కడున్న వారందరినీ ఆకట్టుకున్నాయి.తర్వాత పువ్వులు,కూరగాయలు,ఆకుకూరలతో ,



పూల బతుకమ్మలు పేర్చి బతుకమ్మ ఆట ఆడారు.ఈ కార్యక్రమంలో ముర్రుపాల ప్రాముఖ్యత గురించి, అనుబంధ పోషకాహారం గురించి దినచర్య ప్రకారంగా అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ములుగు సెక్టార్ సూపర్ వైజర్ కావ్య ,ములుగు డిసి మమత,ములుగు బ్లాక్ కో ఆర్డినేటర్ వెంకటరాజు, ప్రాజెక్టు సూపర్వైజర్లు అంగన్వాడీ టీచర్లు ములుగు గ్రామ పంచాయతీ పరిధిలోని గర్భిణీ స్త్రీలు,బాలింతలు, కిషోర బాలికలు,పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## చొప్పదండి వార్త

# చంద్ర గంట అలంకరణలో దర్శనమిచ్చిన దుర్గ మాత

**మల్యాల, ప్రభాతవార్త**



మల్యాల మండల కేంద్రంలో దుర్గ దేవి శరన్న వరాతోత్సవాలు ఘనంగా జరుపుతున్నారు, పలుచోట్ల దుర్గాదేవి విగ్రహాలను నెలకొల్పి భక్తిశ్రద్ధలతో ప్రతిరోజు ప్రత్యేక పూజలు, అలంకరణ, అనంతరం అన్నదాన కార్య క్రమాలు నిర్వహిస్తున్నారు, బుధవారం మూడవరోజు శ్రీ నవ శక్తి దుర్గామాత ఒర్రె గడ్డ వద్ద నెలకొల్పిన దుర్గ మాత చంద్ర గంట అలంకరణలో భక్తులకు దర్శన మిచ్చింది, ఈ సందర్భంగా పలువురు భక్తులు వచ్చి దర్శనం చేసుకున్నారు, ఈ కార్యక్రమంలో భవాని దీక్ష పరులతోపాటు మహిళలు , దుర్గామాతను దర్శనం చేసుకుంటున్నారు,ఇదిలా ఉండగా,మల్యాల లోపలు చోట్ల దుర్గామాత విగ్రహాలు నెలకొల్పి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు

# ఈ నెల 26న మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్

**మల్యాల, ప్రభాతవార్త**

మల్యాల లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోఈనెల 26న మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ మోతే శివరామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ కమిషనర్ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఈ నెల 26 న పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహించబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో హాజరై తమ పిల్లల హాజరు శాతం, వారు పరీక్షల్లో సాధించిన మార్కులు, కళాశాల పురోగతి, కళాశాలలో విద్యార్థులకు కల్పించిన మోలిక వసతులు, సౌకర్యాలు, స్కాలర్ షిప్ లు, క్రీడా సామాగ్రి తదితర అంశాలను సమాజంలో వెల్లడించడం జరుగుతుందన్నారు, అంతేకాకుండా,ప్రతి అంశంపై తల్లిదండ్రులు తమ అమూల్యమైన సూచనలు సలహాలు అందించాలన్నారు. అలాగే హాజరులో, చదువులో వెనుకబడిన విద్యార్థుల పట్ల తీసుకోవాల్సిన అంశాలపై కూడా చర్చ నిర్వహించడం జరుగుతుందన్నారు. కళాశాలలో ఇప్పటికే ఫేస్ రికగ్నిషన్ సిస్టం (ఆన్లైన్లో హాజరు) అమలవుతుందన్నారు. వీటితోపాటు అన్ని తరగతి గదులతో పాటు కళాశాల అంతటా సీసీ కెమెరాల ను అమర్చడం జరిగిందన్నారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో బోధన జరుగుతుందని, ఈ సీసీ కెమెరాలు హైదరాబాద్ లోని కమాండ్ కంట్రోల్ రూమ్ కు అనుసంధానం చేయబడ్డాయని ఆయన తెలిపారు. ప్రతి రోజు సైన్స్ విద్యార్థులకు ఆన్లైన్ ద్వారా (ప్రొజెక్టర్ ద్వారా) ఫిజిక్స్ వాలా క్లాసులు, ఆర్ట్స్ విద్యార్థులకు ఖాన్ అకాడమీ ద్వారా క్లాట్ (కామన్ లా అడ్మిషన్ టెస్ట్) క్లాస్ లు నిర్వహిస్తున్నామని ప్రిన్సిపాల్ వివరించారు..

# ఏఎంవిఐ గా బాధ్యతలు చేపట్టిన వినోద్ రెడ్డి.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,**



తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖలో నూతనంగా ఎన్నికైనటు వంటి 102 మంది అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ లో ములుగు జిల్లాకి కేటాయించిన యరబోలు.వినోద్ రెడ్డి ఆరు నెలల శిక్షణ పూర్తి చేసుకుని సోమవారం విధులలో చేరడం జరిగింది అని ములుగు జిల్లా రవాణా శాఖ అధికారి బారగాడి శ్రీనివాస్ తెలిపారు.ఈ సందర్భంగా ములుగు రవాణా శాఖ కార్యాలయంలో నూతనంగా విధుల్లో చేరిన అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కి రవాణా శాఖ అధికారి బారాగాడి శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపారు.

# రైతు మాదిరిగా నేత కార్మికునికి అండగా ప్రజా ప్రభుత్వం

**- చేనేత పారిశ్రామిక సహకార అభివృద్ధి ప్రభుత్వం కృషి**

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

వేములవాడ, ప్రభాతవార్త:



రైతు మాదిరిగా నేత కార్మికునికి ప్రజా ప్రభుత్వం అండగా నిలుస్తుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. బుధవారం వేములవాడలో చేనేత పారిశ్రామిక సహకార సంఘం ఉత్పత్తి అండ్ వినియోగదారుల సంఘం లిమిటెడ్ 78 వార్షిక, 93వ సర్వసభ్య సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ పాల్గొని మాట్లాడారు. చేనేత పారిశ్రామిక సహకార అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికుల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. నేత కార్మికులకు గడిచన పదేళ్ల కాలంగా ఉన్న బకాయిలను ప్రజా ప్రభుత్వం విడుదల చేస్తుందన్నారు. నేత కార్మికుల కోరిక మేరకు లక్ష రూపాయల వరకు రుణ మాఫీ చేస్తామని అన్నారు. నేతన్న చేయూత, నేతన్న బీమా వంటి అనేక పథకాల బకాయిలను జమా చేస్తున్నామని తెలిపారు. వేములవాడలో నూలు డిపో ఏర్పాటు చేసి ఇప్పటి వరకు 2500 మెట్రిక్ టన్నుల నూలు దారం వంద సొసైటీలకు అందించామని అన్నారు. వస్త్ర పరిశ్రమలో ఆధునిక సాంకేతికతను పెంచేందుకు హ్యాండ్లూమ్ యూనివర్సిటీ, ఐఐహెచ్‌టి ఏర్పాటుకు కృషి చేస్తున్నామని అన్నారు. జిల్లా పరిధిలో చేనేత సహకార సంఘాలకు పావలా వడ్డీ పథకం ద్వారా ఇప్పటి వరకు 15.62లక్షల మంది చేయడం జరిగిందని అన్నారు. ఆర్థిక వ్యవస్థ ఇబ్బందికరంగా ఉన్న పేద ప్రజలపై పన్నుల భారం మోపకుండా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు.

# పేద ప్రజల వరం సీఎం రిలీఫ్ ఫండ్

–పేదవారి ఆత్మగౌరవ ప్రతీక ఇందిరమ్మ ఇల్లు

–ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

ప్రభతవార్త కొనరావుపేట:



పేదవారి ఆత్మగౌరవ ప్రతీక ఇందిరమ్మ ఇల్లు అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు..బుధవారం కొనరావుపేట నిమ్మపల్లి గ్రామంలో కొనరావుపేట మండల పరిధిలో 18 లక్షల 31 వేల విలువైన 52 ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను ముఖ్యఅతిథిగా హాజరై లబ్దిదారులకు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పంపిణీ చేశారు..అనంతరం నిమ్మపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు లబ్దిదారు సుంకే మాధవి ఇందిరమ్మ ఇల్లు స్లాబ్ ను పరిశీలించారు..తమ ఇందిరమ్మ ఇల్లు స్లాబ్ పడుతున్న సందర్భంగా ఆనంద బాష్పాలతో లబ్దిదారు సుంకే మాధవి కన్నీరు పెట్టుకున్నారు.. ప్రజా ప్రభుత్వంలో ప్రజా సంక్షేమం ధ్యేయంగా ముందుకు పోతుందని అన్నారు..నిమ్మపల్లి లో 52 ఇందిరమ్మ మంజూరు చేయడం జరిగిందని ఇప్పటికే నిర్మాణలు శరవేగంగా జరుగుతున్నాయి తెలిపారు..గ్రామాల్లో ఆనాడు కాంగ్రెస్ ఇచ్చిన ఇందిరమ్మ ఇల్లే తప్ప గత పదిసంవత్సరాలలో గత ప్రభుత్వం ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కూడా కట్టించలేదని విమర్శించారు.రాష్ట్రంలోని ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు చూపిస్తే మేము ఓట్లు అడగం, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు లేని ఊరు మేం చూపిస్తాము మీరు ఓట్లు అడగకుండా ఉండాలి అని సవాల్ విసిరారు. ఎన్నికల సమయంలో మేం చేసిన సవాలను స్వీకరించలేదని పేర్కొన్నారు.ఆనాడు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాటను నెరవేరుస్తూ ముందుకు పోతున్నామని స్పష్టం చేశారు..ఇందిరమ్మ ఇల్లు కట్టుకున్న వారు సంతోషంగా తాము పదిలంగా అల్లుకున్న ఇందిరమ్మ ఇల్లు అనీ ఆనందంతో అంటున్నారని విప్ పేర్కొన్నారు.ప్రజా ప్రభుత్వంలో పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని, ఆనాడు చేసినట్లుగా నేడూ గృహ ప్రవేశ సమయంలో నూతన వస్త్రాలు పెట్టడం జరిగిందని గుర్తు చేశారు.93 లక్షల పేద కుటుంబాలకు రాష్ట్రంలో సన్న బియ్యం రేషన్ కార్డు ద్వారా సరఫరా చేస్తున్నామని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత



విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. ఆర్థికంగా అనేక కష్టాలు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రూపాయల జమ చేశామని అన్నారు. రైతు భరోసా క్రింద పెట్టుబడి సహాయం ఎకరానికి 12 వేల రూపాయలకు పెంచి 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయల జమ చేశామని, రైతు బీమా కు 3 వేల కోట్ల అందించామని అన్నారు...వైద్యారోగ్య రంగంలో తెలంగాణ రాష్ట్రం సాధిస్తున్న ప్రగతి, ఇతర రాష్ట్రాలకు స్ఫూర్తిదాయకంగా మారిందని రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టగానే రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచి ప్రజా ఆరోగ్య భద్రతపై ప్రభుత్వానికున్న చిత్తశుద్ధిని చాటుకున్నారని తెలిపారు.మన ప్రాంతంలో వివిధ ఆరోగ్య సమస్యలతో చికిత్స తీసుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వార, ఎల్ఓసి ల ద్వారా ఇప్పటి వరకు 20 కొట్లు పై చిలుకు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు..పేదలకు వైద్య పరంగా ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు..గత ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 10 సంవత్సరాలలో 400 కోట్లు పంపిణీ చేస్తే ప్రజా ప్రభుత్వ ఏర్పడిన నాటినుండి నేటి వరకు 800 కోట్ల మేర లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది అన్నారు..

# ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక గ్రహణం

ప్రభాతవార్త కొనరావుపేట:



ఇంద్రమ్మ ఇళ్ల లబ్ధిదారులకు గత నెల రోజులుగా ఇసుక లేక ఇంటి నిర్మాణ పనులు ఆగిపోయాయి ప్రభుత్వం ఇందిరమ్మ లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు పెట్టకుండా ఇసుక మట్టి ని అందేలా చూడాలని అధికారులకు ప్రభుత్వం ఆదేశించిన కానీ గత నెల రోజులుగా ఇసుక ఇవ్వడానికి ఎలాంటి పర్మిషన్ అధికారులు ఇవ్వడం లేదని కొనరావుపేట మండలం మర్తన్నపేట గ్రామ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేశారు దసరా కు నూతన గృహప్రవేశం చేసి ఇంటిలోకి వెళ్దామని లబ్ధిదారులు ఎంతగా ఆశగా ఎదురు చూశారు కానీ ఇసుక లేకపోవడంతో నిర్మాణ పనులు ఆగిపోయాయి వెంటనే ఇందిరమ్మ గృహాలకు ఇసుక అందించాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరారు

# అన్నపూర్ణ దేవి అవతారంలో దుర్గామాత

చందుర్తి సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:



దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గామాత బుధవారం అన్నపూర్ణ దేవి అవతారంలో భక్తులకు దర్శన మిచ్చారు. మూడవరోజు దుర్గా మాతకు భక్తుల ప్రత్యేక పూజలు నిర్వహించారు. బండ పల్లి గ్రామంలో పల్లె మీద యువ చైతన్య యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం దుర్గామాతను ప్రతిష్టించడం జరుగుతుంది. గ్రామానికి చెందిన మ్యాకల రాజు, నాగరాజు, మధుసూదన్ రెడ్డి, తాళ్ల పెల్లి కాశీనాథం, పందిరి శ్రీను, తీపి రెడ్డి మనోహర్ రెడ్డి తదితరులు దుర్గామాత దీక్షను చేపట్టారు.

# వేములవాడ వార్త

## తల్లి పిల్లలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

ఐసిడిఎస్ సీడిపిఓ సౌందర్య

చందుర్తి సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:



తల్లి పిల్లలు ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు, పోషణ మాసం కార్యక్రమాలను గర్భవతులు, బాలింతలు,చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని వేములవాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ సౌందర్య అన్నారు, చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో బుధవారం పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం సెప్టెంబర్ మాసంలో పోషణ మాసం కార్యక్రమాలను నిర్వహిస్తుందని, బాలింతలు,గర్భవతులు, చిన్నారులు మంచి పౌష్టికాహారాన్ని తీసుకోవాలని పిలుపునిచ్చారు, పుట్టిన పిల్లలకు ముర్రుపాలు పట్టిస్తే ఆరోగ్యంగా ఉంటారన్నారు, రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు, అంగన్వాడి కేంద్రాల్లో కూరగాయలను సాగుచేసి మంచి ఆహారాన్ని అందివ్వలన్నారు,ఈ సందర్భంగా అంగన్వాడి ఉపాధ్యాయులు తయారుచేసిన వివిధ రకాల పోషకాహారాలను గర్భవతులకు బాలింతలకు అందజేశారు, ఏర్పాటుచేసిన పోషకాహార స్టాల్స్ ఆకట్టుకున్నాయి, అలాగే చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శంకరమ్మ ప్రధానో ఉపాధ్యాయులు ఆనంద రెడ్డి, ఉపాధ్యాయుల భూపతి అంగన్వాడి ఉపాధ్యాయులు బుర్ర రేణుక, న్యాత పద్మ, రమా, జ్యోతి, గసికంటి రేణుక, గర్భవతులు బాలికలు పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## సోలార్ విద్యుత్‌ను వినియోగించుకోవాలి

చందుర్తి : సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:



సోలార్ విద్యుత్‌ను వినియోగించుకోవాలని తెలంగాణ రెడ్ కో మేనేజర్ మునీందర్ రెడ్డి అన్నారు. చందుర్తి మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో సోలార్ విద్యుత్‌పై బుధవారం అధికారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పథకంలో భాగంగా సోలార్ రూఫ్ టాప్స్ ఏర్పాటు చేసుకున్న వారికి ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుందని తెలిపారు. గృహ వినియోగదారులు సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటుతో విద్యుత్ బిల్లులు ఆదా చేసుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీజీ రెడ్ కో అసిస్టెంట్ డెవలప్మెంట్ ఆఫీసర్ లక్ష్మీ ్రకాంతరావు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ ట్రావెల్స్‌ను ప్రారంభించిన పిసిసి సభ్యులు

నర్సంపేట, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

పట్టణంలో ఫ్రెండ్స్ ట్రావెల్స్‌ను పిసిసి సభ్యులు పెండెం రామానంద్ బుదవారం ప్రారంభిం చారు. నర్సంపేట పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసుకున్న ఫ్రెండ్స్ ట్రావల్స్‌ను ఆయన నాయకులతో ట్రావల్స్ సభ్యులతో కలిసి ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# పెరటి కోళ్ల పెంపకంతో ఆర్థికాభివృద్ధి సాధించాలి

-డిఆర్డిఎ పిడి కాళిందిని

-అడవీ శ్రీరాంపూర్‌లో పెరటి కోళ్ల పెంపకంపై శిక్షణ ప్రారంభం

-మహిళలకు పెరటి కోళ్ల పంపిణీ

ముత్తారం, ప్రభాతవార్త:

పెరటి కోళ్ల పెంపకంతో స్వయం ఉపాధి ద్వారా ఆర్థికాభివృద్ధి సాధించాలని డిఆర్డిఎ పిడి కాళిందిని అన్నారు. కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం, రామగిరి ఖిల్లా కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో గ్రామాలలో పోషకాహార భద్రత, మహిళల్లో స్వయం ఉపాధి అవకాశాలు పెంపొందించడానికి పెరటి కోళ్ల పెంపకం మీద అవగాహన, శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్‌ను కృషి విజ్ఞాన కేంద్రం మూడు సంవత్సరాల పాటు దత్తత తీసుకొని గ్రామం యొక్క సమగ్ర అభివృద్ధికి వివిధ కార్యక్రమాలను చేపడుతుంది. అడవి శ్రీరాంపూర్‌లోని రైతులు, మహిళల్లో పోషకాహార భద్రతను పెంపొందించడానికి, మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు పెంపొందించడానికి పెరటి కోళ్ల పెంపకం మీద శిక్షణ, పెరటి కోళ్ల పంపిణీ కార్యక్రమం బుధవారం చేపట్టారు. ముఖ్య అతిథిగా డిఆర్డిఎ పిడి కాళింది హాజరై కృషి విజ్ఞాన కేంద్రం వారు పోషకాహార భద్రతలో భాగంగా షెడ్యూల్డ్ కులాల ఉపరి ప్రణాళిక కింద చేపట్టిన పెరటి కోళ్ల పెంపకం శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ అమాగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ అసిల్ జాతి మేలైన పెరటి కోళ్ల పెంపకస్తను గ్రామంలోని రైతులు చేపడుతూ, దీనిని ఒక ఉపాధి మార్గంగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ భాస్కర రావు, డాక్టర్ వినోద్ కుమార్, గ్రామ పంచాయతీ సెక్రెటరీ మల్లీశ్వరి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజయ్య, రైతులున్నారు.



## మంథని వార్త

## జూనియర్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

మంథని ప్రభాతవార్త:



మంథనిలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఫ్రెషర్ డే వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రభుత్వం అందించే ఉచిత విద్యను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రైవేటుకు ధీటుగా ఉత్తమ ఫలితాలు సాధించడం గొప్ప విషయం అన్నారు. పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ కళాశాలలో ఈ కళాశాల నుంచి శ్రీజ ప్రథమ స్థానంలో నిలవడం హర్షణీయం అన్నారు. కళాశాలలో ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. అకడమిక్ క్లాసులు మాత్రమే కాకుండా ఎప్ సెట్, నీట్, క్లాట్ మొదలైన పోటీ పరీక్షలకు సైతం విద్యార్థులను సిద్ధం చేస్తున్నామన్నారు. అనంతరం విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సయ్యద్ సలీం, రిటైర్డ్ ప్రిన్సిపాల్ అంబరీష్, అధ్యాపకులు యూసుఫ్, శ్రీధర్ రావు, తిరుపతి, తిరుమల్, శశాంక్, నగేష్, ఎల్ ఆర్ కే రెడ్డి, శ్రీదేవి, సబిత, మౌనిక, సురేష్, దీపారాణి, సిబ్బంది రాజన్న, అనసూర్య, ప్రభాకర్ పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలలో బతుకమ్మ వేడుకలు

మంథని రూరల్ ప్రభాతవార్త:



మంథని ప్రభుత్వ జూనియర్ బాలుర కళాశాలలో బుధవారం ఎన ఎస్ఎస్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. కళాశాల ఆవరణలో తంగేడు బంతి పూలతో అలంకరణ చేసి కళాశాల మైదానంలో బతుకమ్మను మహిళా అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు ఆటపాటలతో ఘనంగా జరుపుకున్నారు కళాశాల మైదానం రంగుల హరివిల్లుగా మారింది. బతుకమ్మ పాటలతో డాన్స్ లతో కళాశాల మైదానం మార్మోగిపోయింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కోట ఉష ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రీనివాస్, జ్యోతి, మయూరి, మంజుల మాధవి, రేణుక, స్మిత, స్వర్ణలత, రజిత, రాఘవేంద్ర చారి, రాయలింగు, పాషా, శ్రీధర్ వాసీద్, కృష్ణ, అరవింద్, సుదర్శన్, సమ్మయ్య, సరేందర్, శేఖర్, మనోహర్, శ్యాం, రాజలింగు, రవి, పద్మ పాల్గొని బతుకమ్మ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

## ఈ నెల 27న విద్యార్థులకు క్విజ్ పోటీలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

బతుకమ్మ పండుగ సందర్భంగా ప్రతి సంవత్సరం నిర్వహించే ఫ్యామిలీ డే సెలెబ్రేషన్స్‌ను సింగరేణి ఆర్జీ 2లో ఈ నెల 27న నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా సింగరేణి హైస్కూల్ సెక్టార్ 3లో విద్యార్థులకు క్విజ్ పోటీలను చేపడుతున్నట్లు ప్రిన్సిపల్ సుందర్ రావు తెలిపారు. ఆర్జీ 2 ఏరియాలోని అన్ని పాఠశాలల విద్యార్థులు పాల్గొనాలన్నారు. ఐదుగురు సభ్యులు కలిగిన ఒక బృందానికి ఈ క్విజ్ పోటీల్లో పాల్గొనడానికి అవకాశం కల్పిస్తారని తెలియజేశారు. క్విజ్‌లో మొదటి రెండు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు అదే రోజు సాయంత్రం నిర్వహించే ఫ్యామిలీ డే సెలెబ్రేషన్స్‌లో బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు.

## సింగరేణి ఆర్జీ 2ను సందర్శించిన ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 2ను సందర్శించిన సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ, ఏజిఎం ఎస్. వెంకటాచారి బుధవారం సందర్శించారు. సెక్రటరీగా నియమితులైన తరువాత మొదటిసారిగా ఆర్జీ 2 ఏరియాకు వచ్చిన సందర్భంగా జిఎం బి. వెంకటయ్య స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. వారి ఆధ్వర్యంలో సింగరేణి కాలరీస్ ఎడుకేషన్ సొసైటీ మరింత మెరుగు పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్జీ 2 ఏరియాలోని సింగరేణి కాలరీస్ హైస్కూల్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ సుజన్ మెహరా, డిజిఎం ఈఅండ్ఎం రాం రెడ్డి, డిజిఎం ఐఇ మురళీ క్రిష్ణ, ఎస్టేట్స్ అధికారి సునీత, ఐటి మేనేజర్ అశ్విని, ఏరియా సర్వే అధికారి బ్యాందోపాధ్యాయ్, డివైపిఎం వేణుగోపాల్, సీనియర్ సెక్యూరిటీ అధికారి షరీఫ్ మొహమ్మద్, ఎస్ఇ సివిల్ రాజు తదితరులున్నారు.

## అమ్మవారి సన్నిధిలో మహిళల లలిత పారాయణం

మంథని ప్రభాతవార్త;



దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గాంధీచౌక్‌లో నెలకొల్పిన అమ్మవారి మండపం వద్ద మహిళలు సామూహిక లలిత పారాయణము నిర్వహించారు. మంగళవారం రాత్రి నిర్వహించిన ఈ కార్యక్రమంలో రేపాల ఉమాదేవి ఆధ్వర్యంలో మహిళలు డ్రెస్ కోడ్ తో పాటు సామూహిక పారాయణము నిర్వహించారు. అనంతరం భక్తిశ్రద్ధలతో భజన చేశారు. ఈ కార్యక్రమంలో అమ్మవారి భక్తులతో పాటు మహిళలు పాల్గొన్నారు

## రెడ్డి సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు

అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి

మంథని ప్రభాతవార్త:

రెడ్డి సంఘం ఆధ్వర్యంలో మంథని పట్టణంలో బతుకమ్మ సంబరాలను నిర్వహించినట్లు రెడ్డి సంఘం అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి తెలిపారు. బుధవారం మంథని రెడ్డి సేవా సంక్షేమ సంఘం భవనంలో అధ్యక్షులు సురేందర్ రెడ్డి అధ్యక్షతన కార్యవర్గ సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ 25 తేదీ గురువారం రెడ్డి సంఘం భవనంలో బతుకమ్మ ఉత్సవాలు జరుపు కొనుటకు ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నట్లు అయిన తెలిపారు. దీంట్లో భాగంగా ఉదయం 11 గంటలకు బతుకమ్మలు పేర్చుటకు మహిళలందరూ రెడ్డి సంఘం భవనం చేరుకొని బతుకమ్మ పేర్చుటలో సహకరించాలని ఆయన కోరారు . ఇక్కడికి వచ్చి మహిళలు వారికి అందుబాటులో ఉన్న వివిధ రకాల పూలను తీసుకురావాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షుడు ఎంఎస్ రెడ్డి, ఉపాధ్యక్షులు కేకే రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ పెండ్రు రమ సురేష్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి మూల సరోజన తో పాటు పలువురు పాల్గొన్నారు.



## వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

దుగ్గొండి, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

వ్యక్తి గత పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని డిప్యూటీ డీఎంఅండ్ హెచ్‌వో డాక్టర్ ప్రకాష్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం స్వచ్ నారీ స్వశక్తి పరివార్ ఆధ్వర్యంలో చర్మవ్యాధి పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా సిబ్బంది రికార్డులను పరిశీలించారు. మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వైద్య సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. డా. వసంతకుమారి, వాసవి, రాకేష్, భరత్‌కుమార్, సిహెచ్‌వో సలోమి, హెచ్ఈవో సాంబయ్య, సబిత, జ్యోతి, ఎల్టీ స్వప్న, ఫార్మసిస్టు విజయలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ రహెమాన్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తు చేసుకోవాలి

జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ మండల రవీందర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

నవంబర్ 19లోపు అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి క్రింద ఉన్నత చదువులకై అందించే ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి మండల రవీందర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల పెద్దపల్లి జిల్లాలోని ఎస్సీ అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.

# మృతదేహంతో గ్రామస్తుల ధర్నా

**మృతుని కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్**

**ఎండపల్లి, ప్రభాతవార్త:**

రోడ్డు ప్రమాదంలో చికిత్స పొందుతూ మృతి చెందిన బాధిత కుటుంబానికి నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ చర్లపల్లి,గుల్లకోట గ్రామాలకు చెందిన గ్రామస్థులు, మృతుని కుటుంబ సభ్యులు ,మండలంలోని రాజారాంపల్లి గ్రామ జగిత్యాల చౌరస్తా వద్ద మృత దేహం తో ధర్నా కు దిగారు. వివరాల్లోకి వెళితే మండలంలోని చర్లపల్లి గ్రామానికి చెందిన పొన్నం రవి గౌడ్ (45) గత శనివారం గుల్లకోట వైకుంఠధామం వద్ద జరిగిన టాటా ఏసీ బైక్ ను ఢీ కొన్న ఘటనలో తీవ్ర గాయాలు కాగా కుటుంబ సభ్యులు హుటాహుటిన కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతి చెందాడు .మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకొస్తున్న క్రమంలో బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, మృతుడు నిరుపేద కుటుంబానికి చెందిన వాడని రవి గౌడ్ మృతితో కుటుంబ పెద్ద దిక్కును కోల్పోయారని వారి కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ ఇరువురు గ్రామాల గ్రామస్తులు, కుటుంబ



సభ్యులు బుధ వారం సాయంత్రం రాజరాంపల్లి చౌరస్తా వద్ద అంబులెన్స్ లోని మృత దేహంతో ధర్నా కు దిగారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని ఎస్సై ఉమాసాగర్ బాధిత కుటుంబ సభ్యులకు హామీ ఇవ్వడంతో సద్దు మనిగే ప్రయత్నం చేశారు,కాగా మృతుని కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయి పేదరికంతో కొట్టుమిట్టాడుతున్న మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు,

## అన్నపూర్ణాదేవి అలంకరణలో అమ్మవారి దర్శనం

**గొల్లపల్లి, ప్రభాతవార్త :**



దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండల వ్యాప్తంగా మూడవరోజు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి న అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు పలు గ్రామాలలో భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీ కళ్యాణ రామచంద్రస్వామి, శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయాలలో అమ్మవారు గాయత్రీ అవతారంలో దర్శనమిచ్చారు.మండలంలోని రాఘవ పట్నంలో శాకాంబరి అవతారంలో, మండల కేంద్రంలోని వాసవి మా ఆలయంలో, భీమరాజు పల్లి , వెంగలపూర్ లో, వెనుగుమట్ల గ్రామాలలో అమ్మవారు అన్నపూర్ణాదేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. మండల కేంద్రంలోని శ్రీ కళ్యాణ రామచంద్రస్వామి ఆలయంలో, మల్లన్న పేటలో భక్తులకు అన్న ప్రసాదం అందజేశారు. నేడు శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయ ఆవరణలో భక్తులకు అన్న ప్రసాదం అందజేయనున్నట్టు విజయదుర్గ సేవ సమితి సభ్యులు తెలిపారు.బుదవారం భీమ్ రాజు పల్లిలో కళ్లెం రజిత మల్లారెడ్డి దంపతుల చే భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమాలలో అర్చకులు తిరునాహరి సత్యనారాయణ, ఎదులాపురం భాస్కరాచారి, బ్రహ్మశ్రీ తిప్పర్తి సత్య చారి,ఆలయ చైర్మన్, శ్రీ దుర్గా భవాని సేవా సమితి వ్యవస్థాపకులు బొమ్మన కుమార్, వాసవి మాత ఆలయ కమిటీ చైర్మన్ చాడ సత్తయ్య, ఆర్యవైశ్య సంఘం మండల ,పట్టణ అధ్యక్షులు, మహిళలు, నవదుర్గ, విజయ దుర్గ సేవ సమితి సభ్యులు, దీక్ష స్వాములు, నిర్వాహకులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న మంత్రి అడ్లూరి

**గొల్లపల్లి, ప్రభాతవార్త :**



దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాల లో భాగంగా మండల కేంద్రంలోని శ్రీ కళ్యాణ రామచంద్రస్వామి ఆలయంలో నవదుర్గ సేవ సమితి ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గామాతను మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ బుధవారం స్థానిక నాయకులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు మంత్రి నీ శాలువతో సత్కరించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు ఆనందంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నారు. వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు నిశాంత్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ భీమ సంతోష్, వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, నవదుర్గ సేవ సమితి సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## పేద ప్రజలకు సహాయం అందించడమే లక్ష్యం

**మాజీ జెడ్పిటిసి శ్రీ కుమార్**

**ప్రభాతవార్త కొనరావుపేట:**



పేద ప్రజలకు సహాయం అందించడమే లక్ష్యమని మాజీ జెడ్పిటిసిచే న్నమనేని కుమార్ అన్నారు. కోనరావుపేట మండలం కమ్మరిపేట తండాలో మాలోతు గంగారాం అనే వికలాంగునికి మేచినేని శ్రీనివాసరావు ట్రస్ట్ సహకారంతో స్కూటీని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పలు గ్రామాల్లో వినికిడి పరికరాలు వికలాంగులకు స్కూటీలు తన వంతు కృషిగా అందిస్తున్నారని అన్నారు. కోనరావుపేట మండల అభివృద్ధికి తన వంతు కృషి ఎప్పుడు ఉంటుందని అన్నారు ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ సూర్య నాయక్ గోపి పరశురాములు దాసరి దేవరాజు సిద్దు ప్రకాష్ రవి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణ షెడ్డును తొలగించిన దేవాదాయశాఖ అధికారులు

**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:**

దేవాలయ భూమీలో అక్రమంగా నిర్మించిన షెడ్డును దేవాదాయ శాఖ అధికారులు తొలగించారుజగిత్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం వాణి నగర్ జగిత్యాల పట్టణము జిల్లా సర్వేనెంబర్ 171 లో కట్లకుంట గంగర్నాజ అనే వ్యక్తి అక్రమంగా రేకుల షెడ్డు వేయడం జరిగినది




అట్టి షెడ్డును ఈనెల 23 మంగళవారం అట్టి అక్రమ షెడ్డును తొలగించడం జరిగినది.ఇట్టి కార్యక్రమంలో కార్యనిర్వాహణాధికార్లు పి.వామన్ రావు,అనూష యస్. సురేందర్, వి.వెంకన్న ఎం.విక్రమ్ వివిధ దేవాలయాల సిబ్బంది, ధూప దీప నైవేద్యం అర్చకులు, పోలీస్ శాఖ వారు మరియు జవాజి పుల్లయ్య మనవళ్ల సందీప్ మరియు మిథున్ లు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## దుర్గామాత ఉత్సవాలకు మంత్రికి ఆహ్వానం

**గొల్లపల్లి, ప్రభాతవార్త :**



మండలంలోని రాఘవపట్నం గ్రామంలో నిర్వహిస్తున్న దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాలకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను రాఘవపట్నం గ్రామస్తులు, దీక్షపరులు ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు నిశాంత్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ బీమ సంతోష్, వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, రాఘవపట్నం అమ్మ భవాని సేవాసమితి అధ్యక్షులు సిరవేణి రవి, ఉపాధ్యక్షులు చిట్యాల శ్రీకాంత్ , భవాని స్వాములు కాసారపు ప్రవీణ్ , బుర్ర రాజశేఖర్ ,బుర్ర అనిల్, రమణారెడ్డి,వేణుగోపాల్, కృష్ణ, కొలకానీ జలంధర్, బోయపోతు రాజేషం, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రఘంట రూపంలో దర్శనమిచ్చిన అమ్మవారు

**ధర్మపురి, ప్రభాతవార్త:**





దసరా నవరాత్రోత్సవాల్లో భాగంగా ధర్మపురి క్షేత్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం వేళలో అమ్మవారికి విశ్వక్షేన పూజలు దేవ రాధనలు తదితర పూజలు నిర్వహిం చారు. అలాగే చతుషష్టి పూజ, కుమార్చన, హారతి, మంత్ర పుష్పం,తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. చంద్రఘంట రూపంలో దర్శనమిచ్చిన అమ్మవారిని భక్తులు దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ జక్కు రవీందర్, ఆలయ యువ శ్రీనివాస్ ,పాలక మండలి సభ్యులు, అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణాదేవి అవతారంలో దుర్గామాత

**నల్లబెల్లి, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**

శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని నల్లబెల్లి,నరక్కపేట, బోల్లోనిపల్లి, రేలకుంట గ్రామాలలో ఏర్పాటుచేసిన దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. మండల కేంద్రంలోని వాగ్దేవి యువజన కళా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత బుధవారం అన్నపూర్ణాదేవిగా కడవెండి ఆచార్య గణేష్ శర్మ అలంకరించడంతో స్థానిక భక్తులు దర్శించుకున్నారు. అనంతరం ప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాత గంగిశెట్టి శ్రీనివాస్ గుప్తా విజయలక్ష్మి తోపాటు ఉడత లావణ్య భాస్కర్ దంపతులు అమ్మవారికి గజమాల ధారణ కార్యక్రమం చేపట్టారు

# జ్వరం బాధితులకు మెరుగైన వైద్య అందించాలి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

మంథని ప్రభాతవార్త ;

ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే జ్వరం కేసులకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టర్ మంథని, రామగిరి మండలాల్లో విస్తృతంగా పర్యటించారు మంథని పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి, జెబిఎస్ స్కూలు, జడ్పీహెచ్ఎస్ బాలికల స్కూలు, గురుకుల పాఠశాల, రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలోని మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ స్కూల్ , బేగంపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మంథని ఆసుపత్రి కు వచ్చే ఫీవర్ కేసులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, సీజనల్ వ్యాధుల లక్షణాలు గల వారికి ల్యాబ్ లో నిర్ధారణ పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ఓపి సేవలను పెంచాలని, ఓపి సమయంలో వైద్యులు పూర్తి సమయం అందుబాటులో ఉండాలని అన్నారు.మంథని పట్టణ కేంద్రంలోని జెబిఎస్ పాఠశాలలో కాంపౌండ్ వాల్, టాయిలెట్స్, కిచెన్ షెడ్ నిర్మాణ పనులు, బాలికల జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో కాంపౌండ్ వాల్, టైల్స్, అదనపు తరగతి గది నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని అన్నారు. గురుకుల పాఠశాలలో దార్మటరీ



మరమతు పనులు చేపట్టాలని , లైటింగ్ వ్యవస్థ ఇంప్రూవ్ చేయాలని అన్నారు.రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలోని అప్పర్ ప్రైమరీ స్కూల్ లో డి.ఎం.ఎఫ్.టి 9 లక్షల రూపాయలతో చేపట్టిన మరమ్మత్తు పనులు ప్రారంభించాలని, వర్షపు నీరు నిలువ ఉండకుండా గ్రౌండ్ లెవెలింగ్ చేయాలని అన్నారు. పాఠశాలలో డయాస్ నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట మంథని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్, మంథని ఏఈ పిఆర్ అనుదీప్, రామగిరి ఏఈ పిఆర్ వరలక్ష్మి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్యానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట

- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల అందజేత

వేములవాడ, ప్రభాతవార్త:



పేదల ఆరోగ్యానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పట్టణ పరిధిలోని 39 మంది లబ్ధిదారులకు మంజూరైన 13.21లక్షల విలువగల, అదేవిధంగా అర్బన్ మండల పరిధిలో 18 మంది లబ్ధిదారులకు మంజూరైన 4లక్షల విలువజేసే ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బుధవారం ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని అన్నారు. ఇప్పటి వరకు 20కోట్ల ఫైలులకు చెక్కుల వేములవాడ పరిధిలో మంజూరు చేయించడం జరిగిందని అన్నారు. పేదలకు వైద్య పరంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. గత ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 10 సంవత్సరాలలో 400 కోట్లు పంపిణీ చేస్తే ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు 800కోట్ల మేర లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాకేష్, కాంగ్రెస్ నాయకులు అన్నారం శ్రీనివాస్, చిలక రమేష్ తదితరులున్నారు.

# సీఎం సహాయ నిధి నిరుపేదలకు వరం

-ప్రతి గిరిజన తండాకు రోడ్లు వేయడమే ప్రభుత్వ లక్ష్యం

-రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

పెగడపల్లి - నప్రభాతవార్త:





సీఎం సహాయ నిధి నిరుపేదలకు వరం లాంటిదని,రాష్ట్రంలోని ప్రతి గిరిజన తండాకు రహదారులు కల్పించడం ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. కీమలాటపల్లి గ్రామం నుండి ధర్మారం మండలం మల్లాపూర్ వరకు ఎనిమిది కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న రహదారి పనులను అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. రైతులు సూచించిన సమస్యలపై స్పందిస్తూ రైతుల అభిప్రాయం మేరకే రహదారి నిర్మాణం చేపడతామని, ఎవరికి ఇబ్బంది కలగకుండా పనులు జరిగేలా బాధ్యత వహిస్తానని, తండాలకు రహదారులతో పాటు సంక్షేమ భవనాల నిర్మాణానికి కూడా నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. ఎంపీడీవో కార్యాలయంలో 78 మంది లబ్ధిదారులకు రూ.16 లక్షల విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. నాలుగు నెలల క్రితం విద్యుత్ షాక్‌తో మరణించిన నంచర్ల గ్రామానికి చెందిన ఎడ్ల రాజేందర్ రెడ్డి కుటుంబానికి, రూ.5 లక్షల ప్రమాద బీమా చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, తాసిల్దార్ ఆనంద్ కుమార్, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, నాయకులు వోరుగల శ్రీనివాస్, సంధి మల్లారెడ్డి, కడారి తిరుపతి, సింగసాని స్వామి, పూసాల తిరుపతి, సత్తిరెడ్డి,మందపల్లి అంజయ్య, ఇస్లావత్ రవి నాయక్, తడగొండ రాజు, కాట్ల విజయభాస్కర్, చెట్ల కిషన్, కుంచె రాజేందర్, దీకొండ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుంది

## పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. పట్టణంలోని ఫంక్షన్ హాల్ లో కళ్యాణ లక్ష్మి , షాది ముబారక్ చెక్కులను స్థానిక నాయకులతో కలిసి 96 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. 96 లక్షల 11 వేల 136 ల విలువగల చెక్కులను అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు ఆర్థికంగా వొడిదుడుకులను ఎదుర్కొంటూనే అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళుతుంది అన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంతో పాటు ఉచిత కరెంటు, రెండు లక్షల రుణమాఫీ, ఆరోగ్యశ్రీ పథకం 10 లక్షలకు పెంపు, పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ, సన్నవడ్లపై బోనస్, కటింగ్ లు లేకుండా వడ్ల కొనుగోలు, మానేరు నుండి ఇసుక పంపిణీ సులభతరం, లారీలో ఇసుక తరలింపు నిలిపివేసి భూగర్భ జలాల పెంపుకు రైతులకు పరోక్ష సహాయం వంటి ఎన్నో ప్రజా ఉపయోగ పనులను తాము అందించడం జరుగుతుందని చెప్పారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను గుర్తించి రాబోయే ఎన్నికల్లో తాము బలపరిచే అభ్యర్థులను గెలిపిస్తే ప్రజలకు మరింత మేలు జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, తహసిల్దార్ రాకేష్ , మున్సిపల్ కమిషనర్ రమేష్, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, సాయిరి మహేందర్,బిరుదు కృష్ణ, వేగోళం అబ్బయ్య, పన్నాల రాములు, అజయ్ గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు

# రైసింగ్ సన్ విద్యార్థినీ ఎంపిక

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 14న ట్రినిటీ ప్రైమరీ పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి సబ్ జూనియర్ బాలికల కబడ్డీ పోటీల్లో పెద్దపల్లికి చెందిన రైజింగ్ సన్ పాఠశాల విద్యార్థిని సలకాపురం సహస్ర అద్భుత ప్రతిభ కనబరిచింది. దీంతో ఆమె ఈనెల 25 నుంచి 28 వరకు నిజామాబాద్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు తగురం తిరుపతి తెలిపారు. ఈ మేరకు బుధవారం పాఠశాలలో విద్యార్థినిని పాఠశాల కరస్పాండెంట్ సయ్యద్ అహ్మద్, ప్రధానోపాధ్యాయుడు హకీమ్ ఖాన్ అభినందించారు.

# రాజన్న ఆలయానికి రూ.1,00,116 విరాళం

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవ స్థానంకు జగిత్యాల జిల్లా బ్రాహ్మణవాడకు చెందిన కొత్తపల్లి సత్య నారాయణ రూ. 1,00, 116 విరాళంగా అందించారు. ఈ మేరకు బుధవారం ఆలయ అధికారులకు చెక్‌ను అందజేశారు.